నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదివారం
23 మార్చి
2025
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# బిడ్డపుట్టాలంటే... కోతా తప్పదా ?



**సత్తెనపల్లి మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ ఆసుపత్రిలో అత్యధిక సిజేరియన్లు చేస్తున్నారు. కారణ మేదైనా కాన్పుకు వస్తే ఏదో వంకతో ఆపరేషన్లు చేస్తున్నారు ప్రైవేటు డాక్టర్లు. ఇలా అనేక కారణాలు చూపిస్తూ లాభాపేక్షతో కాసులు దండుకుంటున్నారు కొందరు డాక్టర్లు. సిజేరియన్ తో అనేక ఇబ్బందులు ఉన్నాయి. నెలలు నిండకముందే సిజేరియన్ చేసి బిడ్డను బయటకు తీయడం శ్రేయస్కరం కాదని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొంతమందికి ఆపరేషన్ అనంతరం కుట్లు వద్ద ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశం ఉందని, అలానే రక్తస్రావమై బలహీన పడతారు మరికొందరు, ఊబకాయం

- ఆపరేషన్ లేకుండా, కాన్పు లేదా.
- ఇష్టారాజ్యంగా సిజేరియన్లు
- విచ్చలవిడిగా సాగుతున్న ప్రైవేట్ ఆసుపత్రుల తంతు
- అవసరం ఉన్నా, లేకున్నా, ఆపరేషనే !
- ఆపడంలో విఫలమవుతున్న వైద్యశాఖ!

ఇతర శారీరక రుగ్మతలకు గురవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తగు చర్యలు తీసుకొని ప్రైవేట్ ఆసుపత్రుల్లో జరుగుతున్న ప్రసవల సంఖ్యను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఎక్కువ సిజేరియన్ ఆపరేషన్ చేస్తున్న ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నారు ప్రజలు. బిడ్డను కనటం మహిళకు మరో జన్మతో సమానం. అలాంటిది చాలామంది తల్లులు మత్తువల్ల ఇచ్చి ఆపరేషన్ చేయడం వల్ల పుట్టిన బిడ్డను వెంటనే చూసుకోలేని నిస్సహాయ స్థితిలో ఉండటం బాధాకరం. సిజేరియన్ చేయటం చాలా సర్వసాధారణమై పోయింది. ఇది బాలింత ఆరోగ్యం పై మరింత ప్రభావం చూపటంతో పాటు ఎక్కువ నష్టాలు ఉన్నాయన్న విషయం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. అవకాశం ఉన్నంత వరకు సాధారణ ప్రసవానికి ప్రయత్నించాలి అది తల్లిబిడ్డలకిద్దరికీ మంచిది. ప్రైవేట్ ఆసుపత్రులతో పోలిస్తే, ప్రభుత్వ ఆసుపత్రులు సిజేరియన్ ల శాతం చాలా తక్కువ.

## మారిన శంకర్ విలాస్ ఫ్లైఓవర్? ప్లాన్?..!

3 లో..



గుంటూరు నగరంలో నిత్యం వాహనాలు, ప్రయాణికులతో రద్దీగా ఉండే శంకర్ విలాస్ ఫ్లై ఓవర్ వంతెన పనులు ఏప్రిల్ నెలలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అయితే తాజా సమాచారం ప్రకారం. ఫ్లై ఓవర్ వంతెన ప్లాన్ మారినట్లు తెలుస్తోంది. దీనిపై నగరవాసుల్లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నట్లు చెబుతున్నారు. ఈ వంతెన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో రూ.98.కోట్లు నిధులు కేటాయించింది. అయితే తొలి విడత లాడ్జి సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి హిందూ కళాశాల సిగ్నల్ పాయింట్ వరకు ఫ్లై ఓవర్ నిర్మాణం ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత ఈ వంతెన నిడివి తగ్గించినట్లు తెలుస్తోంది. దీనిపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.. మరి అధికారులు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాల్సిందే...

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో






## కేఎస్ఎస్ సర్వేతో పేదల ఆర్థిక పురోగతి

- సర్వేలో ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయాలి
- అర్హులందరికీ ప్రభుత్వ లబ్ధి చేకూరాలి
- గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



కుటుంబ సాధికార సర్వేతో పేద ప్రజల జీవన ఆర్థిక పురోగతి సాధ్యమవుతుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అన్నారు. కుటుంబ సాధికార సర్వేలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములు చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్పష్టం చేశారు. శనివారం స్థానిక తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో క్లస్టర్ ఇన్ చార్జులు, బూత్ లెవెల్ అధికారులతో ఆయన ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ మాట్లాడుతూ కేఎస్ఎస్ సర్వే ప్రతి కుటుంబం ఆర్థిక స్థితిగతులను తెలియజేస్తుందని, దీని ద్వారా ప్రభుత్వ పథకాలు వారికి వర్తింప చేస్తారని వివరించారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఇంటికీ ప్రభుత్వ లబ్ధి చేకూరాలని, దీనిపై టీడీపీ నేతలు దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు.

## నీటి కుంటల నిర్మాణానికి శంకుస్థాపన



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని మోరంపూడి గ్రామ పొలాల్లో జాతీయ జల దినోత్సవం ను పురస్కరించుకొని శనివారం వ్యవసాయ కుంట నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు .ముందుగా టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిపి భూమి పూజ నిర్వహించారు .మండలంలో మొత్తం 50 ఫారం ఫాన్స్ టార్గెట్ లక్ష్యం కాగా 19 మంజూరైనట్లు అధికారులు తెలిపారు. మొదటగా రామకోటి రెడ్డి ,బి. రాణి పొలాల్లో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ షేక్ జబీన్, డిసి చైర్మన్ .గౌరనేని అనిల్, ఎంపీడీవో ఏ. శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ ఇత్తడి రమేష్, కొలకలూరు శ్రీనివాస్ శర్మ, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో మధుబాల, జేఈఈ విజయశ్రీ. గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎస్ .కిషోర్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు జి. సత్యనారాయణ, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ లేబరేటరీస్ నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలకు విశేష స్పందన

ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం



**గుంటూరు సిటీ మేజర్ న్యూస్ :** అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాలలో శనివారం భారతీయ బహుళ జాతి ఔషధ తయారీ సంస్థ దివిస్ లాబొరేటరీస్ వారు నిర్వహించిన పూల్ క్యాంపస్ ఇంటర్వ్యూలకు వివిధ కళాశాలల నుంచి 150 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి. నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమానికి దివిస్ లాబొరేటరీస్ హెచ్.ఆర్.డి. ప్రతినిధులు కె.రామకృష్ణ, కె. ప్రతాప్ రాయుడుల పర్యవేక్షణలో విద్యార్థులకు వ్రాత పరీక్ష, ఇంటర్వ్యూ నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఇంటర్వ్యూ లో 50 మందిని ఎంపిక చేసినట్లు, వారందరికీ దీవిస్ లాబొరేటరీస్ మేనేజ్ మెంట్ వారు నెల రోజులలో జాబ్ ఆఫర్ పంపనున్నట్లు హెచ్.ఆర్.డి. మేనేజర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు, కార్యదర్శి డాక్టర్ ఎస్. మధుసూదన రావు, పాల్గొని దివీస్ ల్యాబ్ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్స్ డాక్టర్ పి. సీతారామయ్య , డాక్టర్ ఎ. ప్రత్యూష, ప్లేస్ మెంట్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ డి.బ్రహ్మ శ్రీనివాస రావు, సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఐలాపురం వెంకయ్య మాజీ ఎమ్మెల్సీ నాయకత్వంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐలాపురం భాస్కర్ శ్రీనివాస్ గారి సారథ్యంలో గుంటూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గుంటూరు సిటీ గార్డెన్స్ సెంటర్ నందు సంఘ కార్యాలయంలో శాలివాహన చక్రవర్తి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. గుంటూరు జిల్లా అధ్యక్షుడు ఇందుర్తి శివన్నారాయణ మాట్లాడుతూ శాలివాహన చక్రవర్తి జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పండుగ గుర్తించి అన్ని జిల్లా కేంద్రాల్లో మండల కేంద్రాల్లో అధికారికంగా నిర్వహించాలని రాజధాని అమరావతిలో శాలివాహన చక్రవర్తి విగ్రహం కవయిత్రి మొల్ల విగ్రహాలు ఏర్పాటు చేయాలని కోరారు. గుంటూరు జిల్లా యూత్ ప్రెసిడెంట్ మామిళ్ళపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఉమ్మడి రాజధాని హైదరాబాదులో కవయిత్రి మొల్ల శాలివాహన చక్రవర్తి విగ్రహాలను ట్యాంక్ బండి పై ఏర్పాటు చేసిన విధంగా అమరావతి రాజధాని లో కూడా రాష్ట్ర ప్రభుత్వం శాలివాహన చక్రవర్తి మరియు కవయిత్రి మొల్ల విగ్రహాలను ఏర్పాటు చేయాలని శాలివాహన కమిటీ హాల్ కు రాజధాని లో ఒక ఎకరా స్థలం కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడు ఆకారపు అంకమ్మరావు గుంటూరు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎనగందుల పూర్ణచంద్రరావు గుంటూరు జిల్లా కార్యదర్శి రాజవరపు శ్రీనివాసరావు గుంటూరు జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిగుంట శ్రీనివాసరావు యూత్ కార్యదర్శి కోందూరు వెంకటేశ్వర్లు యూత్ ఉపాధ్యక్షుడు పుసులూరి సురేష్ ,వెంకటేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులు రాజవరపు సుబ్బారావు ,పూసుకూరి వెంకటేశ్వరరావు, గోడ్డేటి వెంకట నారాయణ శాలివాహన నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో తాఖ్ రాత్రులు - ఎతేకాఫ్ (తపోనిష్ట) దీక్షలు ప్రారంభం



**తాడేపల్లి,మేజర్ న్యూస్:** పవిత్ర రంజాన్ మాసంలో అత్యంత ముఖ్యమైనవిగా అధిక పుణ్యాన్ని ఇచ్చే తాఖ్ రాత్రులు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పలు మసీదుల్లో కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. శుక్రవారం సాయంత్రం 6: 30 నుంచి మొదటి తాఖ్ రాత్ ప్రారంభమైంది. ఆ తరువాత రోజు విడిచి రోజు అంటే ఈనెల 23, 25, 27,29 బేసి తేదీల్లో తాఖ్ రాత్ లను ఆచరిస్తారు. ఈ సందర్భంగా ఐదు రోజులపాటు తరావీ నమాజ్ అనంతరం పవిత్ర ఖురాన్ పఠనంతోపాటు అల్లాహ్ నామ స్మరణ (జిక్ర్) చేస్తారు. రంజాన్ మాసంలోని చివరి పది రోజులను ప్రత్యేకమైనవిగా భావిస్తారు. ఈ పది రోజుల్లో ఏకాగ్రతతో అల్లాహ్ ను ఆరాధిస్తే ఎక్కువ ఫలితాలు లభిస్తాయని, మోక్షానికి మార్గం లభిస్తుందని భావించి ముస్లింలు మసీదుల్లో తాఖ్ రాత్రులు చేపట్టారు. ఐదు తాఖ్ రాత్రుల్లో పవిత్ర బడీ రాత్ వస్తుంది. దీనినే షబ్ ఎ ఖదర్ లేదా లైలతుల్ ఖద్ర్ అనికూడా అంటారు. లైలతుల్ ఖద్ర్ రాత్రి జాగరణ చేసి ప్రత్యేక నమాజ్ ప్రార్ధనలు చేయడంతో వెయ్యి నెలల పాటు ఆరాధన చేసినంత పుణ్యం లభిస్తుందని ముస్లింల ప్రగాఢ విశ్వాసం.

**మసీదుల్లో ఎతెకాఫ్ (తపోనిష్ట) దీక్షలు ప్రారంభం.**

పవిత్ర రంజాన్ మాసంలో లైలతుల్ ఖద్ర్ కు ఎంత ప్రాధాన్యత ఉంటుందో ఎతెకాఫ్ (తపోనిష్ట) దీక్షలకు కూడా అంతే ప్రాధాన్యత ఉంటుంది. రంజాన్ కే మహినేమె..జిస్ గావ్ మె ఏక్ బీ ఆద్మీ ఎతెకాఫ్ నా రహేత.. ఉస్ గావ్ పర్ లానత్ హై. ఔర్ మేరి రహ్మత్ నహీ రహేగి. అంటే రంజాన్ మాసంలో ఒక ఊరిలో ఒక వ్యక్తి కూడా ఎతెకాఫ్ ఉండకపోతే ...ఆ ఊరుపై నా కరుణ, ప్రేమాభిమానాలు ఉండవు అని హదీస్ లో ప్రవక్త (స.అ.సం) స్పష్టం చేశారు. ఎతెకాఫ్ ను చివరి పది రోజులు పాటించాలి. ఇల్లు, కుటుంబం, వృత్తిని పక్కన పెట్టి 24 గంటలు మసీదులో అల్లాహ్ ఆరాధనలో గడపడమే ఎతెకాఫ్ అంటారు. అన్నింటినీ త్యాగం చేసి ఆధ్యాత్మికతతో ఉండే వారిపై అల్లాహ్ అత్యంత కరుణ చూపి వారి మొరను ఆలకిస్తారని ముస్లింల నమ్మకం. సృష్టికర్త అల్లాహ్ కు మొర పెట్టుకుంటే లభించే అనుగ్రహానికి హద్దు ఉండదని కూడా వారి ప్రగాఢ విశ్వాసం. మోక్షమార్గానికి రంజాన్ మాసంలో చివరి పది రోజులు తరావీ, ఎతెకాఫ్, తాఖ్ రాత్రులు ఎంతో పవిత్రమైన రోజులు అని, ఈ రోజుల్లో కఠోర దీక్షలు , రాత్రింబవళ్లు ఖురాన్ పఠనం, జిక్ర్, దైవ బోధనలతో నియమనిష్టతో ఉంటే ఎన్నో మాసాల నుంచి లభించనటువంటి పుణ్యాలు లభిస్తాయని ముస్లింల నమ్మకం.

# డిప్యూటీ మేయర్ పదవి జనసేనకు కేటాయించాలి : ఆళ్ళ హరి



**గుంటూరు మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థలో ఏర్పడనున్న పాలక వర్గంలో డిప్యూటీ మేయర్ పదవిని జనసేనకు కేటాయించాలని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. మేయర్ కావటి మనోహర్ నాయుడు రాజీనామాతో నాలుగేళ్ళుగా కార్పొరేషన్ కు పట్టిన వైసీపీ పీడ విరగడయిందన్నారు. గత పాలక వర్గంలో అన్ని వ్యవస్థలు అవినీతితో కునారిల్లిపోయాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక కార్పొరేషన్ లో కూటమి బలం పెరిగిందన్నారు, ఈ మధ్య జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో ఆరు స్థానాలకు ఆరు స్థానాలూ కూటమి కైవసం చేసుకున్న విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో పాలకవర్గంలో మేయర్ పదవిని టీడీపీ తీసుకుంటే కూటమిలో భాగంగా డిప్యూటీ మేయర్ పదవిని జనసేనకు కేటాయించాలని అయన అన్నారు. కార్పొరేషన్ లో జనసేనకు సైతం గణనీయమైన సంఖ్యా బలం ఉందన్నారు. కూటమి నేతృత్వంలో నగరపాలక సంస్థలో పారదర్శక పాలనకు అంకురార్పణ జరగనుందని ఆళ్ళ హరి అన్నారు.

# ఎన్నారై ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జల దినోత్సవం వేడుకలు



**మేడికొండూరు, మేజర్ న్యూస్ :** మేడికొండూరు సమీపంలోని ఎన్ఆర్ ఐ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కోట శ్రీనివాస్ అధ్యక్షత వహించారు ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి మంచినీటి వనరుల సుస్థిర నిర్వహణపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఈరోజు అనగా మార్చి 22వ తారీఖున ప్రపంచ జల దినోత్సవం జరుపుకుంటున్నారని తెలియజేశారు. నీరు పారిశుధ్యం పై ఐక్యరాజ్య సమితికి చెందిన నివేదిక వెలువడుతుందని తెలియజేశారు. అలాగే పర్యావరణానికి నీరు ఎంతో అవసరం అని నీరు లేని ప్రపంచం ఊహించుకోవడం కష్టమని 1993లో ఐక్యరాజ్యసమితి స్థాపించిన నీటి దినోత్సవం ప్రపంచానికి అవగాహన కలిగించటం మొదలైందని పర్యావరణం వ్యవసాయం పారిశ్రామిక మొదలగు వాటిని నీరు నడిపిస్తుందని మానవ ఆరోగ్యం పారిశుధ్యం నీరు ప్రాథమిక అవసరమని స్వచ్ఛమైన సురక్షితమైన నీరు దొరకటం మిలియన్ల మందికి కష్టంగా మారిపోయిందని తెలియజేశారు. నీటి నిర్వహణ మరియు పరిరక్షణపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీహరి మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు నీటి నిర్వహణ ఎంతో మంచి చేకూరుస్తుందని వర్షపు నీటిని ఒడిసి పట్టుకోవడం నీటి కాలుష్యాన్ని తగ్గించడం వంటి నీటి సంరక్షణ విషయాలు ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని తెలియజేశారు . ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఎస్సే రైటింగ్ కాంపిటీషన్ మరియు డిబేట్ వంటి పోటీలు నిర్వహించి నీటి సంరక్షణ పై అవగాహన కలిగించి విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే ఈ కార్యక్రమంలో కళాశాల ఈడి తిలక్ బాబు గారు సీతారామయ్య వివిధ శాఖల అధిపతులు రెహమాన్, రాము, నాగేశ్వరావు, సౌజన్య గారు కేఎస్ఆర్ , బోధన బోధన యాత్ర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# మారిన శంకర్ విలాస్ ఫ్లైఓవర్? ప్లాన్?..!

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

- **స్థానికుల అసంతృప్తి**
- **త్వరలో ప్రారంభం కానున్న శంకర్ విలాస్ వంతెన పనులు**
- **అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నగరవాసులు**

గుంటూరు శంకర్? విలాస్? పైవంతెన పనులు ప్రారంభమవుతున్న వేళ ప్లాన్ మార్పుపై నగరవాసుల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఫ్లై ఓవర్ డిజైన్? మార్పుతో భవిష్యత్తులో కొత్త సమస్యలు వస్తాయని స్థానికులు, నిపుణులు అంటున్నారు. ఫ్లైఓవర్ కంటే ముందు ఆర్?యూబీ ని సిద్ధం చేయాలని వాహనదారులు కోరుతున్నారు. పెరుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందుల్ని తీర్చటంతో పాటు రైల్వే అవసరాలకు తగ్గట్లుగా గుంటూరులోని శంకర్ విలాస్ వద్ద పాత ఫ్లై ఓవర్ స్థానంలో కొత్తది నిర్మించనున్నారు. దీని కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 98 కోట్ల నిధులు మంజూరు చేసింది. గతంలో 8 మీటర్ల ఎత్తులో ఉన్న ఫ్లైఓవర్‌ను ఇప్పుడు పదకొండున్నర మీటర్ల ఎత్తులో నిర్మిస్తున్నారు. లాడ్జి సెంటర్ వద్ద ఉన్న.అంబేద్కర్ కూడలి నుంచి హిందూ కళాశాల సిగ్నల్ పాయింట్ వరకూ ఒకటిన్నర కిలోమీటర్ల మేర ఫ్లైఓవర్ నిర్మించనున్నట్లు తొలుత ప్రకటించారు. తర్వాత కేంద్రం ఇచ్చిన నిధుల ప్రకారం ఆ స్థాయిలో నిర్మించలేమని తేల్చారు. దీంతో పొడవు కుదించటంతో పాటు డిజైన్లు మార్చేసి 930మీటర్ల మేర నిర్మిస్తున్నారు. డిజైన్ల రూపకల్పన సమయంలో అధికారులు స్థానికులతో సమావేశం నిర్వహించగా ఆర్?యూబీని కూడా నిర్మించాలని సూచించారు. అప్పుడు జీజీహెచ్‌కు వెళ్లటానికి, అటువైపు నుంచి రావటానికి ఇబ్బంది ఉండదని చెప్పారు. శంకర్ విలాస్ వంతెనకు నిధులు విడుదలైనట్లు అధికారులు చెబుతున్నారు. ఏప్రిల్? నుంచి పనులు ప్రారంభించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఆర్ యు బి ముందుగా నిర్మిస్తే ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నా వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుంది. కొత్తగా రూపొందించిన డిజైన్ల ప్రకారం ఫ్లైఓవర్ నిర్మిస్తే శంకర్ విలాస్ వైపు నుంచి జీజీహెచ్‌కు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఎందుకంటే ఫ్లైఓవర్ ఏసీ కాలేజి వద్ద ముగుస్తుంది. కాబట్టి అక్కడి నుంచి వెనక్కు రాలేరు. వీటిని పట్టించుకోకుండా ఇప్పుడు ఫ్లైఓవర్లు డిజైన్ ఖరారు చేయటంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. 'ఈవంతెన ఎత్తు ఎక్కువగా పెట్టి పొడవు కుదించటంతో వాహనాలు పైకి వెళ్లటానికి ఇబ్బంది అవుతుందని నిపుణులు చెబుతున్నారు. బ్రాడీపేట, అరండల్ పేట మధ్య అనుసంధానం లేకుండా కొత్త డిజైన్లు ఉండటంపైనా అభ్యంతరాలు వస్తున్నాయి. కేంద్రం నుంచి మరికొన్ని నిధులు సాధించి పూర్తిస్థాయిలో ఫ్లైఓవర్ నిర్మాణం కోసం ప్రజాప్రతినిధులు కృషి చేయాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇటీవల మూడు వంతెనల మార్గంలో రైల్వే అండర్ పాస్ విస్తరణ పనులకు మూడు నెలలు వాహనాలు ఆపేస్తే నగరవాసులు ట్రాఫిక్ సమస్యలతో నరకం చూశారు. అలాంటిది మూడేళ్లలో పూర్తయ్యే ప్రాజెక్టు విషయంలో అధికారులు ప్రత్యామ్నాయ మార్గాలు ఆలోచించకపోవటాన్ని తప్పుబడుతున్నారు. ఫ్లైఓవర్ కోసం కొన్ని భవనాలను తొలగించాల్సి రాగా చాలా మంది యజమానులు సహకరించేందుకు ముందుకొచ్చారు. మరికొందరు న్యాయస్థానాల్ని ఆశ్రయించారు. స్థానికులతో అధికారులు సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాల్ని పరిగణనలోకి తీసుకుంటే పైవంతెనకు ఉన్న అడ్డంకులు తొలగి పనులు సజావుగా ముందుకెళ్లే అవకాశముంది. అదే సమయంలో స్థానికుల సూచనల్ని పరిశీలించాల్సిన అవసరం ఉంది.

# ఏఎన్ యు లో ముగిసిన మెషన్ లెర్నింగ్ అనువర్తనాల సెమినార్



**ఏ ఎన్ యు / పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో రెండు రోజుల "మెషిన్ లెర్నింగ్ అనువర్తనాల" సెమినార్ విజయవంతంగా ముగిసింది. ఇంజనీరింగ్ కళాశాల, కంప్యూటర్ సైన్స్ విభాగం రెండవ రోజు కార్యక్రమం ప్రొఫెసర్ శ్రీకృష్ణ ప్రాక్టికల్ ఇంటరాక్షన్‌తో ప్రారంభమైంది. ఆయన మెషిన్ లెర్నింగ్ అనువర్తనాల ప్రాయోగిక వినియోగాలను వివరిస్తూ, పరిశోధన, అభివృద్ధిలో వీటి ప్రాముఖ్యతను వివరించారు. తదనంతరం డా. చంద్రశేఖర్ జాతోత్ గారు, నైట్ ఎన్ ఐ టి రాయ్‌పూర్ ఏ 1 ఆధారిత బ్లాక్‌చైన్ వాక్సిన్ సిఫారసు వ్యవస్థ" అనే విప్లవాత్మక విషయంపై ప్రసంగించారు. ఈ సెమినార్‌లో ఆరోగ్యరంగంలో ఖచ్చితమైన సేవలకు (ప్రేసిషన్ హెల్తకేర్ ) ఉన్న పెరుగుతున్న అవసరాన్ని తీర్చేందుకు, ఏ 1 డ్రివెడ్ అనలిటిక్స్, బ్లాక్‌చైన్ సెక్యూరిటీ ఎలా ఉపయోగపడతాయో చర్చించారు. ముఖ్యంగా రియల్-టైమ్ వాక్సిన్ సిఫారసులు,సురక్షిత రోగి డేటా నిర్వహణ ప్రామాణిక మిల్లుదనం పెంచే బ్లాక్‌చైన్ సమగ్రత వంటి అంశాలపై వివరంగా చర్చించారు. అంతేగాక, ఎ1 పరిశోధకులు, బ్లాక్‌చైన్ డెవలపర్లు, ఆరోగ్యరంగ నిపుణులు తమ పరిశోధనలను, అవగాహనలను పంచుకున్నారు. ఈ సెమినార్ ద్వారా వ్యక్తిగతీకృత వ్యాక్సిన్ సిఫారసులకు ఏ 1 ఆల్గారిథమ్లు, రోగి డేటా భద్రతలో స్మార్ట్ కాంట్రాక్టుల పాత్ర, వ్యాక్సిన్ సరఫరా శృంఖలాలో నకిలీ వ్యాక్సిన్లను అరికట్టడంలో బ్లాక్‌చైన్ ప్రాముఖ్యత వంటి కీలకమైన విషయాలపై పాల్గొనేవారు అవగాహన పొందారు. ఈ రెండు రోజుల సెమినార్ సాంకేతికతను ప్రజారోగ్య రంగంలో సమర్థవంతంగా వినియోగించేందుకు దోహదపడే ఒక ముఖ్యమైన అడుగు గా నిలిచింది. కార్యక్రమం చివరగా వాలిడిక్టరీ సెషన్ సెమినార్ డైరెక్టర్ డా.యు .సతీష్ కుమార్, కోశాధికారి డా. కొండ చైతన్య వారి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధృవపత్రాలు అందజేయడం జరిగింది. విశ్వవిద్యాలయం, పరిశోధన మరియు సాంకేతికతకు ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి కార్యక్రమాలను మరింత ప్రోత్సహిస్తుందని అధికారులు తెలిపారు.

# కళ్ళు, అవయవ, దేహదానంపై విస్తృతస్థాయి ప్రచారం అవసరం




**ఎస్ హెచ్ ఓ వ్యవస్థాపకులు డాక్టర్ టి. సేవ కుమార్**

**గుంటూరు మేజర్ న్యూస్:** వర్తమాన సమాజంలో రక్తదానం పై కొంత ప్రజల్లో అవగాహన ఉన్నప్పటికీ కళ్ళు, అవయవ, దేహదానం పై ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు విస్తృత ప్రచారం కల్పించాలని సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ తాత సేవ కుమార్ పేర్కొన్నారు. ప్రజా ఆలోచన వేదిక ఆధ్వర్యంలో స్థానిక బ్రాడీపేట ఎస్హెచ్ఓ సమావేశ మందిరంలో కళ్ళు అవయవ దేహదానం ఆవశ్యకతపై వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రజలతో అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ సేవ కుమార్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలలో ఈ అంశంపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉన్నారన్నారు. మనదేశంలో అన్ని నమ్మకాలలో అశాస్త్రీలయ నమ్మకాలు వల్ల ప్రజల ఆలోచన విధానాలలో వెనుకబాటు తనం ఉన్నదన్నారు. మనిషి మరణానంతరం దేహం మట్టిలో కలిసిపోవడం, బూడిదగా మారటం వల్ల ఏమాత్రం ప్రయోజనం ఉండదని చెప్పారు. సీనియర్ సిటిజన్స్ సర్వీస్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు బి. కైలాస్ నాథ్ మాట్లాడుతూ మరణానంతరం కళ్లదానం ద్వారా పదిమందికి చూపు తెప్పించవచ్చని, బ్రెయిన్ డెడ్ ద్వారా గుండె, లివరు, కిడ్నీలు వంటి అన్ని ప్రధాన అవయవాలు అవసరమైన వ్యక్తులకు వైద్యులు అమరుస్తారని తద్వారా ఆ వ్యక్తి తిరిగి బ్రతికున్న వారి రూపేణా పునర్జన్మను పొందవచ్చు అన్నారు. స్వచ్ఛంద సేవకుడు వల్లూరి సదాశివరావు మాట్లాడుతూ కళ్ళు, అవయవ, దేహదానంపై అన్ని విద్యాసంస్థల్లో, బహిరంగ వేదికల ద్వారా పూర్తి స్థాయిలో చైతన్యం కలిగించేందుకు, ప్రజా ఉద్యమంగా మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పలువురు వక్తలు పూర్తిస్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. కళ్ళు దేహ అవయవదానం ఆవశ్యకతపై ప్రజా కళాకారుడు షేక్ సైదా స్వయంగా వ్రాసి ఆలపించిన పాటకు మంచి స్పందన లభించింది. ఈ సందర్భంగా ఇటీవల శంకర నేత్రాలయానికి తన భార్య జానకి మరణానంతరం నేత్రాలను దానం చేసిన చింతలపాటి శంకర శాస్త్రి కి చిరు సత్కారం చేశారు. ప్రజా ఆలోచన వేదిక అధ్యక్షులు మేడూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో కందిమళ్ల శివప్రసాద్, టీవీ కృష్ణమూర్తి, సాగర్, సెర్ప్ సంస్థ హనుమ ప్రసాద్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు మండవ శ్యాంసుందర్, డాక్టర్ టీవీ రత్నరావు, డాక్టర్ పోతురాజు శ్రీనివాసరావు, సిహెచ్ సావిత్రి, మురలీకృష్ణ, యూట్యూబర్ రాధాకృష్ణ, రమణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆంజనేయులు చౌదరి మృతి



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలోని 13వ వాదనపు జిల్లా కోర్టులో సీనియర్ న్యాయవాదిగా పేరొందిన మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పంగులూరి ఆంజనేయులు చౌదరి శనివారం కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పరిస్థితి విషమించడంతో నరసరావుపేటలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచారు. పీపీసీగా అందరికీ సుపరిచితులైన ఆంజనేయులు చౌదరి మరణం తీరనిలోటని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. న్యాయవాది వృత్తిలో అంచలంచెలుగా ఎదిగారని, జూనియర్లకు ఎంతో విలువైన సలహాలు సూచనలు అందజేసేవారని గుర్తు చేసుకున్నారు. చౌదరి మృతి వార్త తెలుసుకున్న నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, జనసేన రాష్ట్ర కార్యదర్శి, నరసరావుపేట ఇంఛార్జి సయ్యద్ జిలానీతో పాటు కూటమి నేతలు, పట్టణ ప్రముఖులు ప్రకటనలో సంతాపం తెలిపారు.

## శ్రీశ్రీ సద్గురు త్యాగరాజ స్వామి వారి షష్టమ ఆరాధన మహోత్సవం

**పెదకాకాని,మేజర్ న్యూస్ :** శ్రీ శ్రీ సద్గురు త్యాగరాజ స్వామి వారి సప్తమ ఆరాధన మహోత్సవం,నాదస్వర కచేరి ఈ కార్యక్రమం పెదకాకాని శ్రీశ్రీ గంగా భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది తెలిపారు. సోమవారం సా.గ%శీ%.5.30 ని.లకు గొప్ప నాదస్వర కచేరి అంగరంగ వైభవంగా మొదలవుతుంది తెలిపారు. కావున వివిధ ప్రాంతాల నుండి నాయి బ్రాహ్మణ సోదరులు నాయి బ్రాహ్మణ సంఘీయులు అందరూ రావలసిందిగా కోరారు.

## మెగా జాబ్ మేళాలో ఉద్యోగ పత్రాలను అందుకున్న విద్యార్థులు




**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోగల చింతలపూడి గ్రామంలోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో మాజిక్. డిప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో 500 మంది పైబడి విద్యార్థులు హాజరు కాగా 256 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ చందు రామారావు, కార్యదర్శి చందు విజయలక్ష్మి తెలిపారు. మాజిక్ డిప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన 256 మంది విద్యార్థులకు శనివారం ఉద్యోగ పత్రాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎన్. లక్ష్మీనారాయణ, రాఘవేంద్ర విష్ణు, . మా జిక్ డీప్ ఫౌండేషన్ సంస్థకు చెందిన సిహెచ్ మోహన్ ,పుష్పలత ,దిలీప్ కళాశాల అధ్యాపకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎకనామిక్స్‌లో బుర్రి నిర్మలకు డాక్టరేట్ ప్రధానం



**ఏ ఎన్ యు/ పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎకనామిక్స్ విభాగంలో "యాన్ ఎకనామిక్ ఎనాలసిస్ ఆఫ్ డైరీ ఫార్మింగ్ ఇన్ గుంటూరు డిస్ట్రిక్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్" అంశంపై పరిశోధనలు చేపట్టిన బుర్రి నిర్మలకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పరిశోధన విభాగపు కోఆర్డినేటర్ డాక్టర్ పి సుధాకర్ తెలిపారు. ఎకనామిక్స్ విభాగాధిపతి ఆచార్య కడిమి మధుబాబు ఆమెకు పరిశోధన పర్యవేక్షకులుగా వ్యవహరించారు. డాక్టర్ నిర్మల ఏసీ కళాశాలలో ఎకనామిక్స్ అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బుర్రి నిర్మలను, అధ్యాపకులు పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.


### బహిరంగ ప్రకటన

ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని నా క్లయింట్స్ అయిన బయ్యన వెంకట శ్రీనివాసరావు S/O జగన్నాద్ధరావు సాతులూరు గ్రామం, పల్నాడు జిల్లా నివాసులు, శ్రీమతి అయినవోలు రవింద్ర భర్త అయినవోలు వెంకటేశ్వర్లు (లేటు) గుంటూరు, గుంటూరు జిల్లా అను వారికి వారి భర్త యొక్క విలునామా ద్వారా సంక్రమించినటువంటి ఆస్తిని కొనుగోలు చేయు నిమిత్తం సంప్రదించియున్నారు. ఈ షెడ్యూలు ఆస్తికి సంబంధించి ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ఈ దిగువ నెంబరుకు ది. 26-03-2025లోగ సంప్రదించవల సినది.

షెడ్యూలు

అయినవోలు వెంకటేశ్వర్లు గారి వీలునామా ద్వారా అయినవోలు రవింద్ర (వెంకటేశ్వర్లు గారి రెండవ భార్య) గారికి చెందినటువంటి ఆస్తికి వివరములు. డి.నెం. 334 పట్టా నెం. 553, జి.నెం. 310211రు పట్టాదారు పాస్ పుస్తకం గుంటూరు డి. నరసరావుపేట రి.డి. నరసరావుపేట సబ్.డి యిలాకా సాతులూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన సాతులూరు గ్రామము తాలూకు డి.నెం. 334రు మింజుమలె అయినవోలు రవింద్ర గారికి హక్కు కలిగిన య. 2-00 సెంట్ల మగాణి భూమి హద్దులు.

తూర్పు : దన్నవరపు పేరయ్య వగైరాలు
పడమర : కాకర్ల యోగయ్య
ఉత్తరం : అయినవోలు శ్రీరంగం వారి కుమారులు
దక్షిణం : అయినవోలు గోపాలరావు వగైరాల భూమి

సంప్రదించవలసినది :
**యం.యం. షరీఫ్,** అడ్వకేట్,
నరసరావుపేట, సెల్ నెంబర్ **8978626315**

## ఫారం పాండ్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట మండలం పెద్దిరెడ్డిపాలెం గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సేద్యపు నీటికుంట(ఫారం పాండ్) శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొని శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు కార్యకర్తలు రైతులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారి తిరునాళ్ల ఏర్పాట్లను పరిశీలించిన డి.ఎస్.పి



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్:** దుర్గి మండలం అడిగోప్పల గ్రామ శివారు నిదానంపాడు లో వెలసిన శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి తిరునాళ్ళ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరగనుంది. గురజాల డిఎస్పి జగదీష్ తిరునాళ్ల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ తిరునాళ్లకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేశారు అన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్ పరంగా మేము ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఆలయానికి వెళ్ళే దారి వచ్చే దారి సపరేట్ చేశామని అలాగే దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసాము అని , పోలీసుల ను కూడా ప్రత్యేక బృందాలుగా ఏర్పాటు చేశామన్నారు.ఎలాంటి అ వాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ తో పాటు ఆలయ సహాయ కమిషనర్%d% కా ర్య నిర్వహణ అధికారి సైదమ్మ భాయి, సూపరింటెంట్ ప్రసాద్, వ్యవస్థాపక ధర్మకర్త యాగంటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మాట నిలబెట్టుకున్నా సీఎం నారా చంద్రబాబు



**నరసరావుపేట, మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణకు ఉద్యమ ఆద్యుడు మందా కృష్ణ మాదిగ.... రూపకర్త ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు..... ఫలప్రదాత ప్రధానమంత్రి మోదీ అని తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి మానుకొండ జాహ్నవి అన్నారు. ఎన్నికల సమయంలో ఎస్సీ వర్గీకరణపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగానే మాట నిలబెట్టుకున్నారని కొనియాడారు. మాదిగల పక్షపాతని మరోసారి సీయం చంద్రబాబు నాయుడు నిరూపించుకున్నారని పేర్కొన్నారు. మాదిగ జాతి సీయం చంద్రబాబుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని తెలియజేసారు. ఈ సందర్భంగా శనివారం మానుకొండ జాహ్నవి మాట్లాడుతూ మాదిగ బిడ్డల కొన్ని దశాబ్దాల నిరీక్షణకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ముగింపు పలికారని ఆనందాన్ని వ్యక్తం చేశారు. వర్గీకరణపై ఆపోహలు అక్కర్లేదని ఏవరికీ నష్టం జరగదని సీయం చంద్రబాబు వెల్లడించారని చెప్పారు. ఎస్సీ ఉపకులాల్లో సమ న్యాయం కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణను కూటమి ప్రభుత్వం చేసిందని పేర్కొన్నారు. 2011 జనాభా లెక్కల ప్రాతిపాదికనే రాష్ట్ర యూనిట్ గా ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని నిర్ణయించామని సీయం చంద్రబాబు తెలియజేశారన్నారు. అదేవిధంగా 2026 జనగణన తర్వాత వర్గీకరణను జిల్లాల వారీగా అమలు చేసి అందరికీ సామాజిక న్యాయం అందించేందుకు కట్టుబడివున్నామని సీయం చంద్రబాబు తెలియజేశారని వివరించారు. నారా వారిపల్లెనుండే మందా కృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణకు పాదయాత్ర ప్రారంభించారు. ఎం.ఆర్.పీ.ఎస్ వ్యవస్థపక అధ్యక్షులు మందా కృష్ణమాదిగ దండోరా పేరుతో గత 25 సంవత్సరాల క్రితం అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీయం... ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారా వారిపల్లె నుంచే దండోరా పేరుతో పాదయాత్రను ప్రారంభించారని గుర్తు చేశారు. అప్పట్లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వున్నా సీయం చంద్రబాబు ఎస్సీ వర్గీకరణపై జస్టిస్ రామచంద్రరావు కమిటీని కూడ వేశారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం 2010లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ముట్టడికి వెళ్లి జైలు పాలు అయ్యానని గుర్తు చేసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ సాధనలో లాయర్స్ ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఢిల్లీలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని తనవంతుగా కృషి చేశానని తెలిపారు. తన జీవితంలో 2003లో ఎస్సీ వర్గీకరణ ఉద్యమం ప్రారంభమయినదని తెలియజేసారు. అప్పట్లో నారావారిపల్లెకు ఎస్సీ వర్గీకరణ ఉద్యమం చేరిందని పేర్కొన్నారు. అక్కడి నుండి ఎస్సీ వర్గీకరణే ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ సచివాలయయానికి చేరి నేడు విజయం సాధించిందని ఆనందాన్ని వ్యక్త పర్చారు. ఎస్సీ వర్గీకరణ అనే ఉద్యమ పుస్తకంలో తనకు కొన్ని బంగారు పేజీలు వున్నాయని మానుకొండ జాహ్నవి గుర్తు చేసుకొని భావోద్వేవానికి గురయ్యారు.

# మీకు నచ్చితేనే చేయండి : ప్రదీప్ మాచిరాజు

- సాంకేతికత నిరంతరం మారిపోతుంది : కాడెన్స్ ఇన్వెకాస్ డైరెక్టర్ నల్లపనేని మాధురి
- క్రియేటివిటీకు టెక్నాలజీను జోడించాలి : విజ్ఞాన్ సంస్థల చైర్మన్ లావు రత్తయ్య
- విజ్ఞాన్ నిరులలో వైభవంగా ముగిసిన జాతీయ స్థాయి నిరులోత్సవ్-2కే25
- క్రీడల్లో సత్తా చాటిన విద్యార్థి లోకం





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

విద్యార్థులు ఏదైనా పనిని ప్రారంభించే ముందు మీకు నచ్చితేనే చేయండని యాంకర్, యాక్టర్, విజ్ఞాన్ పూర్వ విద్యార్థి ప్రదీప్ మాచిరాజు అన్నారు. స్థానిక గుంటూరు రూరల్ మండలం పలకలూరులోని విజ్ఞాన్ నిరుల మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయస్థాయి టెక్ ఒడిస్సీ, కల్చరల్ కాస్కేడ్, క్రియేటివ్ కాన్వస్, వర్డ్ సింఫణీ, బిజినెస్ పరేడ్, చిల్ థ్రిల్, స్పోర్ట్స్ ఫెస్ట్ "నిరులోత్సవ్%-%2కే25"ను శనివారం ఘనంగా ముగిసింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యాంకర్, యాక్టర్, విజ్ఞాన్ పూర్వ విద్యార్థి ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఏం సాధించాలన్నా ధైర్యం, ఆత్మస్థైర్యం ఉండాలి. అవి ఉంటేనే విజయం మీ సొంతమవుతుందన్నారు. విజ్ఞాన్స్ కళాశాలలో ఇంజినీరింగ్ పూర్తిచేసి.. ఇక్కడికే ముఖ్య అతిథిగా రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. మహిళా విద్యార్థినుల్లో సవాళ్లను అధిగమించే సామర్థ్య లక్షణాలు ఉంటాయని.... మీరు అనుకుంటే ఏదైనా సాధించగలుగుతారన్నారు. వచ్చేనెల ఏప్రిల్ 11న తను నటించిన "అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి" సినిమా విడుదల అవుతుందని, సినిమాను అందరూ ఆదరించి అఖండ విజయం అందించాలని విద్యార్థులను కోరారు. ఈ చిత్రాన్ని కామెడీ ఎంటర్టైనర్గా తెరకెక్కించామన్నారు. ఈ సినిమాలో యాక్షన్ ఎపిసోడ్స్, ఎమోషన్స్, డ్రామా ప్రేక్షకులందరికీ నచ్చుతాయన్నారు. ఈ సినిమా తన మనసుకు బాగా దగ్గరైన సినిమానని తెలియజేసారు. ఈ సినిమాలో తన పాత్ర ఇప్పటివరకు చేసిన పాత్రల కంటే వైవిధ్యభరితమైనదని తెలియజేసారు.

**సాంకేతికత నిరంతరం మారిపోతుంది : కాడెన్స్ ఇన్వెకాస్ డైరెక్టర్ నల్లపనేని మాధురి**

కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన కాడెన్స్ ఇన్వెకాస్ డైరెక్టర్ నల్లపనేని మాధురి మాట్లాడుతూ సాంకేతికత నిరంతరం మారిపోతుందని తెలిపారు. ప్రతి విద్యార్థికి ఫైటింగ్ స్పిరిట్, ఫ్లెక్సిబుల్ మైండ్సెట్, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ ఉండాలన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడు లెర్నింగ్ ప్రక్రియను ఆపకూడదన్నారు. విద్యార్థులు ఏదైనా పనికి ఎక్కువ సమయాన్ని కేటాయించే బదులు.. అదే పనిని ఇష్టంగా, అభిరుచితో చేయాలన్నారు. మీ కలల సాకారానికి అంకితభావంతో కృషి చేస్తే ఉన్నతంగా ఎదిగే శక్తి సామర్థ్యాలు మీలో ఉన్నాయని అన్నారు. ఇది సాధించలేనేమో అనే భయం, సందేహాలకు జీవితంలో తావివ్వొద్దని సూచించారు.

**క్రియేటివిటీకు టెక్నాలజీను జోడించాలి : విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య**

వినూత్న ఆలోచనలకు కాసింత క్రియేటివిటీ, టెక్నాలజీను జోడించి ఉపయోగించుకుంటే జీవితంలో విద్యార్థులు ముందుకు దూసుకెళ్లి పోవచ్చని విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ లావు రత్తయ్య అన్నారు. ఇలాంటి ఉత్సవాలను త్సవాలను నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఒకరితో మరొకరు ఎలా మెలగాలి? బృంద సమూహంగా ఎలా పనిచేయాలినే విషయాలు తెలుస్తాయన్నారు. ప్రతి విద్యార్థి కూడ సామాజిక, మానసిక, భావోద్వేగాలను నియంత్రణలో ఉంచుకోవాలన్నారు.

**నిరులోత్సవ్- 2కే25 విజేతలకు బహుమతులు**

జాతీయ స్థాయి విజ్ఞాన్ నిరులోత్సవ్లో భాగంగా మొత్తం 45 ఈవెంట్లను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు విలువైన నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను, సర్టిఫికెట్లను అందించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సినిమా హీరోయిన్ దీపిక పిల్లి, ఎస్బీఐ మేనేజర్ కే.ప్రియాంక, విజ్ఞాన్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, నిరుల ప్రిన్సిపల్ డాక్టర్ పాతూరి రాధిక, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక మైలురాయి : మంత్రి నాదెండ్ల



**తెనాలి, మేజర్ న్యూస్ :** ధాన్యం కొనుగోలులో కూటమి ప్రభుత్వం చారిత్రాత్మక మైలురాయి చేరుకుందని రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. శనివారం తెనాలిలోని ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మనోహర్ మాట్లాడుతూ అన్నదాతలను వైసిపి చీకటి పాలన నుండి విముక్తులను చేశామన్నారు. ఖరీఫ్ స్ఫూర్తితో రబీలోని ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వైసిపి ప్రభుత్వంతో పోల్చుకుంటే గుంటూరు జిల్లాలోనే 746 శాతం అధికంగా ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా మంత్రి లోకేష్ సూచన మేరకు సన్నబియ్యం పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం రైతులను అదుకునేందుకు అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రంలో ఎన్నడూ జరగని విధంగా ఇప్పటి వరకు 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఇందుకుగాను రైతుల ఖాతాలో రూ.8 వేల కోట్లు నగదును జమ చేయడం జరిగిందిన్నారు. ఇది ఒక మైలురాయని, ఇంత పెద్ద మొత్తంలో ఏ ప్రభుత్వం కొనుగోలు చేయలేదని చెప్పారు. ఒక గుంటూరు జిల్లాలో 40 వేల మెట్రిక్ టన్నులను, బాపట్ల జిల్లాలో 91వేల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. నెల్లూరు జిల్లాలో గత ప్రభుత్వంలో ఒక బస్తా కూడా ధాన్యం కొనుగోలు చేయకుండా అధికారులు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఉద్యోగులు రోలెక్స్ వాచీలు, స్కోడా కారులు ఉపయోగిస్తున్నారంటే వారు ఏ స్థాయిలో అవినీతి చేశారో దీనినిబట్టి చెప్పవచ్చని తెలిపారు. దళారులను నమ్మి ఎవరు మోసపోవద్దని, నేరుగా తమధాన్యాన్ని రైతుభరోసా కేంద్రాల్లో అప్పగించవచ్చునన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అనేక చర్యలు తీసుకున్నామని ప్రకటించారు.

# ఈ నెల 29 నుండి తెనాలిలో ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

- ఆలపాటి శివరామ కృష్ణయ్య మెమోరియల్ ఆధ్వర్యంలో పోటీలు
- ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



**తెనాలి, మేజర్ న్యూస్ :** తెనాలి లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో జరుగుతున్న ఎడ్ల బల ప్రదర్శన ఏర్పాట్లను ఎమ్మెల్యేనక్కా ఆనంద బాబు శనివారం పరిశీలించారు. ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఆలపాటి శివరామ కృష్ణయ్య మెమోరియల్ ట్రస్టు ఈ నెల 29 నుంచి ఏప్రిల్ 4వరకు ఎడ్ల బాల ప్రదర్శన పోటీలు నిర్వహించనున్నారు. ఏర్పాట్లను పరిశీలించిన ఆయన పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ ఈ నెల 29నుంచి 4వరకు జరిగే రాష్ట్ర స్థాయి ఎడ్ల బల ప్రదర్శన పాల ప్రదర్శన గతంలో జరిగిన విధంగా జరుగుతాయని చెప్పారు. 2011 నుంచి అవకాశం ఉన్నంత వరకు దిగ్విజయంగా ఎడ్ల బల పాల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు నేపథ్యంలో ఎడ్ల బల ప్రదర్శన పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని చెప్పారు. వ్యవసాయం ,సాంకేతిక పని ముట్లు, హార్టి కల్చర్ షాప్ లు మెడిసిన్ మొక్కలు, పశు ప్రదర్శన ఎగ్జిబిషన్ జరుగుతుందని తెలిపారు. ఎడ్ల బల ప్రదర్శన కి సుమారు 100ఎడ్ల వస్తాయని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమం రైతులకు ప్రజలకు ఆహ్లాదకర వాతావరణంలో జరుగుతాయన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీలుగా ఏర్పడి పనులు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఎడ్ల బల ప్రదర్శన పెద్ద పండుగ వాతావరణంలో కార్యక్రమం జరుగుతుంది ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు అవ్వాలని కోరారు. ఎడ్ల బల ప్రదర్శనకి ఎంపీలు,ఎంఎల్ఏలు, కార్పొరేషన్ చైర్మన్ లు ప్రముఖులు కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. ఆయన వెంట టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ప్రపంచాన్ని తలకిందులు చేయగల శక్తి యువతకు ఉంది

- విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసిన జగన్
- కిట్స్ ఇంజనీరింగ్ కాలేజీ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి






**గుంటూరు, మేజర్ న్యూస్ :** ప్రపంచాన్ని తలకిందులు చేయగల యువ శక్తికి భావి తరాలను నిర్మించగల మేధాశక్తికి సమస్యల సుడిగుండాల నుంచి పరిష్కారాన్ని సృష్టించగలిగినటువంటి ఇంజనీర్లకు.. బోధించే టీచర్లకు మనస్ఫూర్తికి ధన్యవాదాలు కేంద్ర కమ్యూనికేషన్ శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు . కేకేఆర్ అండ్ కె ఎస్ ఆర్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 2కె 25 కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు ..మీలో ఎవరైనా అమెరికాకు, ఆస్ట్రేలియా, యూకేకు ఎక్కడికైనా వెళ్ళండి. కానీ అందులో 5-10% మాత్రమే పరిధి దాటి ముందుకు వెళ్లగలుగుతున్నారు. సమస్యలకు పరిష్కారం కనుగొన్న నాడే విద్యార్థులకు వినూత్న ఆలోచనలు ఉద్భవిస్తాయి. మీకున్న సమస్యల నుంచి ఒక పరిష్కారాన్ని వెతకండి. అదే మీ బిజినెస్ ఐడియా అవుతుంది. నేను అమెరికా వెళ్ళిన తొలినాల్లలో ఎన్నో ఇబ్బందులు పడ్డాను. నా కష్టమే నన్ను నిలబెట్టింది. అమెరికాలో ఉన్న టాప్ 200 కంపెనీలో నాదొక బెస్ట్ కంపెనీగా నిలబెట్టేందుకు ఎంతో కృషి చేశాను. ఇవాళ అమెరికాలో ఒక గొప్ప సామ్రాజ్యాన్ని స్థాపించగలిగానని గర్వంగా చెప్పగలుగుతున్నాను. మీ సొంత సమస్యలను పరిష్కరించుకున్నంత మాత్రాన విజయవంతం కాలేరు. మీరు జెన్యూన్‌గా అవతలి వ్యక్తుల సమస్యలను పరిష్కరించ గలిగినప్పుడు మీరు కచ్చితంగా విజయవంతమవుతారు. మీరు ఏ రంగంలో ముందుకు వెళ్తున్న తీసుకునే నిర్ణయాలు స్వచ్ఛంగా ఉండాలి. ధర్మాన్ని పాటించాలి అవినీతి రహితంగా పనిచేయగలిగినప్పుడే ఆలస్యమైనా అద్భుతమైన విజయం నీ చేజిక్కుతుంది. మీరు నాయకత్వ లక్షణాలతో ముందుకెళ్లగలిగినప్పుడే మీ చుట్టూ ఉన్న వాళ్ళకు స్ఫూర్తి కలిగించగలుగుతారు.

**జగన్ మూలంగా ఆందోళనలు**

అమరావతిలో నిర్మించబడ్డ విట్ యూనివర్సిటీ, ఎస్ఆర్ఎం యూనివర్సిటీలు ఈసారి గనుక టిడిపి ప్రభుత్వం రాకపోయి ఉంటే ఉన్న కాలేజీలను అద్దెలకు ఇచ్చేసి వెళ్లిపోదామని అనుకున్నారు. ఒక బలమైన, సమర్థవంతమైన ప్రభుత్వం అందుబాటులో లేకపోతే విద్యాసంస్థలు ఎలా వెనకడుగు వేస్తాయో ఇదే ఒక నిదర్శనం. మీరేమీ భయపడానవసరం లేదు. మీకు ఒక యంగ్ అండ్ డైనమిక్ మంత్రి నారా లోకేష్ గా అందుబాటులో ఉన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రూ. 4,150 కోట్లు విద్యాసంస్థలకు బకాయిలు వదిలేసి వెళ్లారు.టిడిపి ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లో రూ. 1400 కోట్ల బకాయిలను విడుదల చేసి సహకరిస్తుంది. విద్యా సంస్థల అభివృద్ధికి అభ్యున్నతికి అండగా నిలిచే నారా లోకేష్ మనకు తోడుగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో కిట్స్ విద్య సంస్థ చైర్మన్ కోయ సుబ్బారావు, ఇన్ఫోసిస్ డెలివరీ హెడ్ నర్రా సురేష్ , కిడ్స్ విద్యాసంస్థల సెక్రటరీ కోయి శేఖర్ , డైరెక్టర్ కె హరిబాబు , ప్రిన్సిపల్ డాక్టర్ పి బాబు తదితరులు పాల్గొన్నారు.

# కెఎల్‌యులో సినీఫిలియా 2025 పోస్టర్ విడుదల




**తాడేపల్లి, మేజర్ న్యూస్ :** చలనచిత్ర నిర్మాణ కళను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఔత్సాహిక చిత్ర నిర్మాతలకు వేదికను అందించేందుకు కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీలోని లలిత కళా విభాగం అధ్వర్యంలో సినీఫిలియా 2025 అనే పేరుతో ఏర్పాటు చేసిన జాతీయ స్థాయి షార్ట్ ఫిల్మ్ ఫెస్టివల్ అధికారిక పోస్టర్‌ను శనివారం నాడు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ మాట్లాడుతూ సినీఫిలియా 2025 పేరుతో జరుగనున్న జాతీయ స్థాయి లఘు చిత్రాల పోటీలలో తమ సినిమా ప్రతిభను ప్రదర్శించడానికి సృజనాత్మకంతో కూడిన చిత్ర పరిశ్రమ నిపుణులు, యువ చిత్ర నిర్మాతలను ఒకచోట చేర్చే గొప్ప ఉత్సవంగా ఉంటుందని అన్నారు. ఈ ఉత్సవంలో షార్ట్ ఫిల్మ్ స్క్రీనింగ్‌లు, ఇంటరాక్టివ్ సెషన్‌లు, పలురకాల పోటీలు ఉంటాయన్నారు. యువత ఆలోచనలకు పదును పెట్టే విదంగా ఉండే కళాత్మక దృష్టిని ప్రోత్సహిస్తుందన్నారు. ఈ సందర్భంగా లలిత కళా విభాగాధిపతి డాక్టర్ వై. సుభాష్ మాట్లాడుతూ యువ ప్రతిభను పెంపొందించడంతో పాటు వారికి పరిశ్రమలకు గుర్తింపును అందించడంలో ఇటువంటి వేదికలు ముఖ్య పాత్రను పోషిస్తాయని నొక్కి చెప్పారు. విజువల్ స్టోరీ టెల్లింగ్ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి కెఎల్ విశ్వవిద్యాలయం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారదివర్మ, ప్రో వైస్ చాన్సలర్లు డాక్టర్ కె. రాజ శేఖర్ రావు, డాక్టర్ ఎ.వి.ఎస్. ప్రసాద్, డాక్టర్ ఎన్. వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్‌ఎస్, అంతర్జాతీయ సంభందాల డీన్ డాక్టర్ ఎం.కిషోర్ బాబు, విద్యార్థుల ప్రోగ్రెషన్, స్కిల్ డెవలెప్ మెంట్ డాక్టర్ ఎ. శ్రీనాథ్, లలిత కళా విభాగాధిపతి సుభాష్ యలవర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు

**ఈపూరు మేజర్ న్యూస్:-** విద్యార్థులు మానసికంగా, ఉత్సాహంగా గడపాలంటే క్రీడలు ఎంతో అవసరమని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో బీపీఈడి ప్రధమ,ద్వితీయ సంవత్సరం విద్యను అభ్యసిస్తున్న ఎస్కే హాయిమ్, ఎం ప్రేమ్ కుమార్ లు చోడవరంలోని ఆర్ వి ఆర్ జె సి ఇంజనీరింగ్ కళాశాల నందు ఈనెల 20, 21వ తేదీల్లో జరిగిన అంతర్ కళాశాల బేస్బాల్ పోటీలలో పాల్గొని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ జట్టుకు ఎంపికయ్యారని ఈనెల చివరి వారంలో చండీగర్లోని పంజాబ్ యూనివర్సిటీ నందు జరిగే అంతర్ విశ్వవిద్యాలయ పోటీలలో ఆచార్య నాగార్జున విశ్వవి ద్యాలయ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూయువత వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి మార్గంలో నడవాలని, ఆటలు ఆడటం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం పెంపొందుతుందని, విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఆటలపై మక్కువతో చదువును నిర్లక్ష్యం చేయొద్దన్నారు. విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు బాగా చదవాలన్నారు. అనంతరం తమ కళాశాల విద్యార్థులను కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ మెదరమెట్ల రామ శేషగిరిరావు అధ్యాపకులు ఆర్ బలరాం నాయక్ సిహెచ్ అరవింద్ ఎం దాసు కె వంశీ చైతన్యలు అభినందించారు.

## వినియోగదారులు హక్కులపై కెఎల్ యు విద్యార్థుల అవగాహన



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** వినియోగదారులు వస్తువు కొనుగోలు, సేవల వినియోగంలో అనుసరించాల్సిన నిబంధనలను వినియోగదారుల హక్కులు అంటారని, ఇవి మోసపూరిత చర్యలు, నాణ్యత లేని ఉత్పత్తుల విక్రయం జరిగినప్పుడు వినియోగదారుల రక్షణ చట్టం ద్వారా న్యాయం పొందవచ్చునని కెఎల్ యూనివర్శిటీ విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్. ప్రసాద్ సూచించారు. శనివారం మంగళగిరి మండలంలోని నూతక్కి గ్రామంలో యూనివర్శిటీ బీఏ (ఐఏఎస్) ఎన్ఎస్-ఎస్ విభాగం ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కుల రక్షణ చట్టంపై వాలంటీర్లు ఇంటింటి అవగాహన నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. వినియోగదారులు కొనుగోలు చేసే ఉత్పత్తుల సమాచారం, ధర, తయారీ తేదీ, గడువు తేదీ, కంపెనీ వివరాలు, నాణ్యత, సురక్షితమైనవిగా ఉండాలని, లేకుంటే భయపడకుండా జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలోని వినియోగదారుల కమీషన్ లేదా ఫిర్యాదుల పరిష్కార ఫోరంలో ఫిర్యాదు చేయవచ్చునని డిపార్ట్ మెంట్ ఆఫ్ ఆర్ట్స్ విభాగాధిపతి డాక్టర్ బి.శివనాగయ్య వివరించారు. నాణ్యతలేని ఉత్పత్తులు, తప్పుదోవ పట్టించే ప్రకటనలు, సేవా లోపాల వలన నష్టం జరిగితే కేసు వేసి న్యాయ పరిహారం పొందే హక్కు ఉంటుందని, మంచి ఉత్పత్తి ఎంచుకోవటం, బిల్లు తీసుకోవటం, నాణ్యతలేని సేవల గురించి ఆన్ లైన్ పోర్టల్ లేదా 14404 నెంబర్ కి కాల్ చేసి అధికారులకు ఫిర్యాదు చేయవచ్చునని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీకాంత్ రెడ్డి అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ఫీల్డ్ కో-ఆర్డినేటర్ పి.సురేష్, వాలంటీర్లను యూనివర్శిటీ వీసీ డాక్టర్ జి.పార్ధసారధివర్మ, ప్రోవీసీలు డాక్టర్ ఏవీఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, డాక్టర్ ఎన్.వెంకట్రామ్, డీన్ డాక్టర్ హబీబుల్లాఖాన్ తదితరులు అభినందించారు.

## గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా॥చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలతో మమేకమయ్యారు ప్రతి ఒక్కరితో ఆప్యాయంగా మాట్లాడుతూ వారి యొక్క సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు సమస్యలపై ఇచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు.

## నృసింహునికి నందమూరి మోహనకృష్ణ పూజలు.



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో శనివారం సాయంత్రం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు కుమారుడు నందమూరి మోహనకృష్ణ శ్రీ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ స్వామివారికి, శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవార్లకు ఆయన పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి అన్నపురెడ్డి రామకోటి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ మంజు భవాని**





**తాడేపల్లి, మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ మంజు భవాని అన్నారు. శనివారం తాడేపల్లిలో మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు టిడిపి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించి, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంజు భవాని మాట్లాడుతూ మండే ఎండలలో దాహార్తుల దప్పికను తీర్చేందుకు మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. చలివేంద్రంలో నిత్యం మంచినీరు, మజ్జిగ పంపిణీ చేస్తారన్నారు. ప్రత్యేక రోజుల్లో అల్పాహారం అందిస్తారని చెప్పారు. వేసవిలో ఆటో, రిక్షా కార్మికులు, ఇతర ప్రాంతాల నుంచి పనుల పై వచ్చే వారు తాగునీటికి ఇబ్బందులు పడకుండా చలివేంద్రాలు దోహదపడతాయని తెలిపారు. అంజనాద్రి డోర్స్ అధినేత లంక వంశీ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో చలివేంద్రాలు బాటసారులకు ఎంతో దోహదపడతాయన్నారు. ఎండలు తగ్గేవరకు చలివేంద్రాలు కొనసాగిస్తామని చెప్పారు.మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు తాడేపల్లితో పాటు గుంటూరు, మంగళగిరి, అమరావతి, విజయవాడ వంటి ప్రాంతాలకు ఈ చలివేంద్రాలను విస్తరించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.దుర్గా ప్రసాద్, సూరి రాఘవేంద్రరావు, తోట వంశీ నాగుల్ మీరాలతో పాటు ఇతర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు సత్తెనపల్లి రానున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి

**సత్తెనపల్లి మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో నాబార్డ్ నిధులతో అదనంగా నిర్మించిన భవనన్ని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభిస్తారని ఎమ్మెల్యే కన్నా కార్యాలయం తెలిపింది. అనంతరం రాజుపాలెం మండలం మొక్కపాడు గ్రామం వద్ద బ్రిడ్జి శంకుస్థాపన లో పాల్గొంటారు. ఆయనతో పాటు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు పాల్గొనే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కన్నా కార్యాలయం ప్రకటన ద్వారా తెలియజేసింది.

## చిన్న పిల్లలు నీలిరంగు బెలూన్‌లతో ప్రదర్శన



**నూజెండ్ల మేజర్ న్యూస్ :** ప్రపంచ జల దినోత్సవ సందర్భంగా మండలంలో పెద్దవరం గ్రామ పాఠశాల హెచ్ఎం ఘంటా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి శనివారం ర్యాలీ నిర్వహించారు. నీటి విలువను తెలియజేస్తూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. అన్ని కాలాలలోనూ నీటిని పొదుపు చేయాలని, నీటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ చేపట్టాలని నాగేశ్వరరావు, గ్రామస్తులను కోరారు. విద్యార్థులచే నీటి ఉపయోగాలను చెప్పించారు. ర్యాలీలో చిన్న పిల్లలు నీలిరంగు బెలూన్ లతో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అంగన్వాడీ టీచర్ బీబులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నిరసన



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి ఎయిమ్స్ హాస్పటల్ ఓపి విభాగం వద్ద అవుట్సోర్సింగ్ ఉద్యోగులు శనివారం నిరసన కార్యక్రమం చేపట్టారు. 2019 నుండి ఆర్పీఎఫ్ సంస్థలో ఇక్కడ సేవలందిస్తున్నామని, గతంలో మేము రూ. 21, 900 జీతం తీసుకున్నామని కానీ ఇప్పుడు ఎస్ఎంసి అనే కొత్త సంస్థ కాంట్రాక్టు తీసుకుందన్నారు. కొత్త సంస్థ వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం వారు నిర్ణయించిన జీతం ఇస్తారని ఆశించామని కానీ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ జీతాల గురించి వారిని అడిగితే మీకు ఇష్టమైతే విధులు నిర్వహించాలని, లేకుంటే మీ ఇష్టమని బెదిరిస్తున్నారని తెలిపారు. గత 90 రోజులుగా మా జీతాలు గురించి అడిగినా మమ్మల్ని ఏ మాత్రం పట్టించు కోవడం లేదని వాపోయారు. దయచేసి ప్రభుత్వం స్పందించి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ఈ విషయమై త్వరలోనే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటి మంత్రి నారా లోకేష్ ను కలిసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాబు కుటుంబానికి రూ.3లక్షలు అందజేసిన గురజాల శాసనసభ్యులు యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** గురజాల నియోజకవర్గం పిడుగురాళ్ల పట్టణం నందు ఇటీవలన్నారనించిన 14వ వార్డుకు చెందిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు కీర్తిశేషులు షేక్ సుభాని కుటుంబ సభ్యులకు గురజాల శాసనసభ్యులు ఎరపతినేని శ్రీనివాసరావు రూ 3 లక్షల రూపాయలు అక్షరాల మూడు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి ఆ కుటుంబానికి అండగా నిలిచి పిల్లల చదువుకు సహాయం అందిస్తానని తెలపడం జరిగింది. కుటుంబ పెద్ద కోల్పోయిన పార్టీ కుటుంబ సభ్యుడి కుటుంబానికి పెద్దదిక్కుగా నిలబడి సహృదయంతో ఆ కుటుంబాన్ని ఆదుకున్న గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే యరపతినేని



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను పంపిణీ చేసిన గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పిడుగురాళ్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గురజాల నియోజకవర్గంలో వివిధ అనారోగ్య కారణాలతో బాధపడుతూ హాస్పటల్లో చికిత్స చేయించుకుని, ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకోలేని పరిస్థితుల్లో ఉన్న పేద ప్రజలకు బాసటగా ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా 39 మంది లబ్ధిదారులకు గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు రూ. 35,36,587/-(ముప్పై ఐదు లక్షల ముప్పై ఆరు వేల ఐదు వందల ఎనభై ఏడు) రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్) చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.

# దళితుల మధ్య చిచ్చుగా చూస్తున్న వైసీపీ అధినేత జగన్



**మంద కృష్ణ మాదిగ**

గుంటూరు మేజర్ న్యూస్ : వర్గీకరణ గురించి జగన్ తప్పుగా చెబుతున్నారని దళితుల మధ్య చిచ్చు పెట్టాలని వైసిపి అధినేత జగన్ చూస్తున్నారని వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆరోపించారు. జగన్ తన అభిప్రాయాన్ని అదిములపు సురేష్ ద్వారా చెప్పించారని ఏద్దేవా చేసారు. ఎస్సి వర్గీకరణను చిచ్చు గా జగన్ భావించి అసెంబ్లీ లో వెల్లడించారు. మా కన్నును మా వేలితో చేత పొడవా లని చూస్తున్నారన్నారు. వైసీపిలో మాలల ఆధిపత్యం కోసం మాదిగలను అనగదొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సీఎం చంద్రబాబునాయుడు, మాజీ సీఎం జగన్ ఎస్సి వర్గీకరణ విషయంలో స్పష్టత, నిజాయితీ విషయంలో ఆకాశం- భూమి కి ఉన్న తేడా ఉంది. మాదిగ రిజర్వేషన్ ఉద్యమం మొదలు పెట్టిన సమయంలో సీఎం గా చంద్రబాబు నాయుదు ఉన్నారన్నారు. మార్చ్ 25, 1996 న బషీర్ బాగ్ దగ్గర జరిగిన కార్యక్రమంలో ఎస్సి వర్గీకరణ కు కట్టుబడి ఉంటానని బాబు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. జస్టిస్ రామచంద్ర కమిటీ వేసి మా నిర్ణయాన్ని ఆమోదించారన్నారన్నారు. మధ్యలో స్వార్ధపరులు చేసిన పనుల వలన వర్గీకరణ రాష్ట్రపతి వద్దకు వెళ్ళింది 1999 లో వర్గీకరణ జరిగిందన్నారు. వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్లు నిలుపుదల చేయాలని గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు కూచిపూడి సత్యం మాదిగ ఎం ఎస్ పి జాతీయ నాయకులు చిలక సాంబయ్య మాదిగ, ఎం జె ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వేమూరి సుధీర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు మురికిపూడి హృదయ రాజ్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు, దున్న సాంబయ్య మాదిగ, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు, నంబూరు తబిత మాదిగ, ఎం ఎస్ ఎస్ రాష్ట్ర నాయకురాలు ఆలపాటి కరుణా మాదిగ ఎం ఎస్ పి రాష్ట్ర నాయకురాలు పల్లెపోగు థామస్ మాదిగ, ఎం ఎస్ పి సీనియర్ నాయకులు తోడేటి యేసుపాదం మాదిగ, జిల్లా అధికారప్రాతినిధి కూచిపూడి సుందర్రావు మాదిగ, సీనియర్ నాయకులు జిల్లా అధ్యక్షులు యాద్దనపూడి జ్యోతి మాదిగ ఉన్నారు.

# చెరువు కట్ట బజారు సచివాలయంలో పి4 సర్వే



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పి4 సర్వేలో భాగంగా ఈరోజు చెరువు కట్ట బజార్ సచివాలయంలో ఉన్నటువంటి అన్ని వార్డులలో వార్డు సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిధులుగా మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మున్సిపల్ కమిషనర్ పర్వతనేని ఉపేంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు. మున్సిపల్ చైర్మన్ సుబ్బారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇదివరకు ఓ సర్వే ని సైలెంట్ గా నిర్వహించింది. అది తొలి విడత మాత్రమే. ఇప్పుడు దానికి రెండో విడత మొదలైంది. ఇది మరింత పకడ్బందీగా జరుగుతుంది. ఈ సర్వే ద్వారా ప్రజల పూర్తి వివరాలు ప్రభుత్వం తెలుసుకుంటుంది. అసలు ఈ సర్వే దేనికో తెలుసుకుందాం.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ప్రజలను కూడా భాగస్వామ్యం చేసి, వారికి కూడా దీర్ఘకాలిక ప్రయోజనాలు, లాభాలు వచ్చేలా చేయాలని ఏపీ కూటమి ప్రభుత్వం ప్లాన్ చేసింది. అందుకోసం ఉగాది (మార్చి 30) నుంచి పి4 విధానం తేవబోతుంది. ఇదేంటంటే.. ఆంధ్రప్రదేశ్లో చేపట్టే ప్రాజెక్టులు, అభివృద్ధి పనుల్లో ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలు పెట్టుబడులు పెట్టినట్లే.. ప్రజల కూడా పెట్టుబడి పెట్టే ఛాన్స్ ఉంటుంది. అంటే.. దాదాపు షేర్లలో పెట్టుబడి పెట్టినట్లుగా అనుకోవచ్చు, ఇలా పెట్టే పెట్టుబడులకు వచ్చే లాభాలను ప్రజలు కూడా పొందుతారు. ప్రభుత్వం %ూ%4 సర్వే చేస్తుంది. ఈ సర్వే ద్వారా ప్రజల స్థితిగతులు తెలుసుకోవాలని ప్రయత్నిస్తుంది. మార్చి 8 నుంచి రెండో విడత సర్వే మొదలైంది ఇందులో భాగంగా.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారు. వీరు పది రోజులు పాటు దీన్నే నిర్వహిస్తారు సర్వే ద్వారా 27 ప్రశ్నలు అడిగి సమాధానాలు రాసుకుంటారన్నారు. తొలి విడతలో సర్వేలో పాల్గొన్న కుటుంబాల విషయం వివరాలను గ్రామ సభలో ప్రదర్శించారు. ఈసారి ఈ సర్వే ని గ్రామాల్లో నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో పేదరికం తొలగించి, అందరికీ ఆరోగ్యం, ఆదాయం, ఆనందం ఉండేలా చేయాలని ఈ సర్వే చేపడుతున్నారు. తద్వారా ఎవరైనా పాల్గొనకపోతే ఆ విషయాన్ని అధికారులకు చెప్పవచ్చు. ఇంతకీ ఏం సర్వేలో ఏం అడుగుతున్నారు అనేది పరిశీలిస్తే.. మొత్తం 27 ప్రశ్నల ద్వారా కుటుంబ పూర్తి సమాచారం రాబట్టేలా ప్లాన్ చేశారు. ప్రశ్నలను గమనిస్తే.. కుటుంబంలో మొత్తం సభ్యులు ఎంతమంది? ఇంటి ఓనర్ పేరేంటి? మిగతా సభ్యులు పేర్లేంటి? ఇంట్లో ఎంతమంది సంపాదిస్తున్నారు? వారు ఏ ఏ ఉద్యోగాలు చేస్తున్నారు? ఇల్లు ఎలా ఉంటుంది? సొంత ఇల్లా? అద్దె ఇల్లా? ఇల్లు ఏ ప్రాంతంలో ఉంది? సొంత స్థలం ఉందా? ఎన్ని వాహనాలు ఉన్నాయి? టు వీలర్ , ఫోర్ వీలర్? ఇలాంటి వివరాలు తెలుసుకుంటున్నారు. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? అనే ప్రశ్నించారు. అలాగే బ్యాంకు ఖాతాలు వివరాలు తెలుసుకుంటున్నారు. ఇంట్లో టీవీ, ఫ్రిజ్, వాషింగ్ మిషన్, ఎయిర్ కూలర్, ఏసీ ఇలా ఏవేవి ఉన్నాయి? తాగునీరు వస్తుందా? నెలకు ఎంత కరెంట్ బిల్లు వస్తుంది? వంట గ్యాస్ వాడుతున్నారా? ఉచిత సిలిండర్ తీసుకుంటున్నారా? ఇన్కమ్ టాక్స్ చెల్లింపులు చేస్తున్నారా? ఐటీ రిటర్న్ ఫైల్ చెల్లిస్తున్నారా? గత రెండేళ్లలో ఎంత పనులు చెల్లించారు? ఇలా రకరకాల ప్రశ్నలు అడుగుతున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాండురంగ శ్రీను, కూటమి నాయకులు హాజరైనారు.

# వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి ఏప్రిల్ మొదటి వారంలో శంకుస్థాపన



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రికి ఈ సంవత్సరం ఏప్రిల్ మొదటి వారంలో శంకుస్థాపన జరిగే అవకాశం ఉందని ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు, వంద పడకల ప్రభుత్వ సాధన కమిటీ సభ్యులు శనివారం రాత్రి మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. మంగళగిరి పట్టణంలోని ద్వారకా నగర్ లో గల ఎస్ఎల్ఎం చైతన్య హై స్కూల్లో జరిగిన విస్తృత సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమావేశంలో అనేక విషయాలు చర్చించి అనంతరం విలేకరులకు తెలియజేశారు. మంగళగిరిలో అంతర్జాతీయ ప్రమాణాలతో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని చినకాకాని గ్రామ పరిధిలో గల యార్లగడ్డ వెంకన్న చౌదరి క్యాన్సర్ ఆసుపత్రి స్థల ఆవరణలో పది ఎకరాల్లో నిర్మాణం జరుగుతుందని వారు తెలిపారు. ఇందుకు నిధులకు మంజూరు చేసిన మంగళగిరి ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు అభినందనలు తెలియజేశారు. ఎన్నో సంవత్సరాల పాటు ప్రజల అండదండలతో ఉద్యమం చేసిన ఫలితంగా మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మాణానికి కృషి చేస్తున్నారని వారు తెలిపారు. కమిటీలో ఇద్దరిని సాధన కమిటీ నుండి సభ్యులుగా తీసుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. 1,44,000 సదరపు అడుగులలో నిర్మాణం జరుగుతుందని తెలిపారు. అన్ని డిపార్ట్మెంట్లు వస్తాయని వారు తలిపారు. వాడితోపాటు డి ఎడిషన్ సెంటర్, దయాలసిస్ సెంటర్ కూడా వస్తున్నాయని చెప్పారు. డిజైన్ బాగా చేశారని చెప్పారు. జి ప్లస్ త్రీ కి ప్రపోజల్ కూడా మంజూరు చేయడం జరిగిందని వారు చెప్పారు. ఆస్పత్రి నిర్మాణం జరిగే వరకు అందరూ సహకరించాలని వారు కోరారు. అదేవిధంగా 2026 సంవత్సరం ఏప్రిల్ నాటికి పూర్తి చేసే విధంగా నిర్మాణ పనులు జరిగేందుకు మంత్రి నారా లోకేష్ కృషి చేస్తానని చెప్పారు అని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా ఆరోగ్య వేదిక గౌరవాధ్యక్షులు డాక్టర్ కె వి ఎస్ సాయి పసాద్, మంగళగిరి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ కన్వీనర్ డాక్టర్ వంశీకృష్ణ, కో కన్వీనర్ నన్నపనేని నాగేశ్వరావు, వంద పడకల సాధన కమిటీ సభ్యులు గంజి చిరంజీవి, ప్రజా ఆరోగ్య వేదిక కార్యదర్శి ఏ జయరాజు, ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు, ఎస్ బాలకృష్ణ, జేవి రాఘవులు, ఎస్ ఎస్ చెంగయ్య, ఎం నాగేశ్వరావు, పి బాలకృష్ణ, ఎం బాలాజీ, ఎం రవి, వందక పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ సభ్యులు చిన్ని తిరుపతయ్య, ఎస్ కృష్ణ ప్రసాద్, ప్రసాద్ బి సుందర్ రెడ్డి, యు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# 98 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

**మంగళగిరి, మేజర్ న్యూస్:** 1998 డీఎస్సీలో నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేయాలని 1998 డీఎస్సీ మిగిలిన అభ్యర్థులు, ఆంధ్రప్రదేశ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్ క్లబ్ లో 1998 డిఎస్సి మిగిలిన అభ్యర్థుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ 1998 డీఎస్సీలో ఓసీలకు 50 మార్కులు, బీసీలకు 45, ఎస్సీలకు 40 మార్కులను కటాఫ్ గా నిర్ణయించి ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చారని కానీ ఆయా క్యాటగిరీలలో తగినంత మంది అభ్యర్థులు ఇంటర్వ్యూకు అర్హత సాధించలేకపోవడం వల్ల 5 మార్కులు తగ్గించి ఇంటర్వ్యూలకు పిలిచారని వారు తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం 2023 ఏప్రిల్ లో ఓపెన్ మెరిట్ ప్రాతిపదికగా 1998 డిఎస్సీ వారికి ఎం టి ఎస్ పద్ధతిలో ఉద్యోగాలు ఇవ్వడం వల్ల కడప, కర్నూలు, గుంటూరు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, నెల్లూరు, కృష్ణ, ప్రకాశం జిల్లాలకు చెందిన బీసీ, ఎస్సీ, వికలాంగులు, మహిళా అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. ఆనాడు ఉన్న పోస్టులను ఆయా కేటగిరీలలో మెరిట్ ప్రాతిపదికన ఇవ్వకుండా రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా ఉద్యోగాలు ఇవ్వడంతో ఎనిమిది జిల్లాల్లోని రెండువేల కుటుంబాలను అన్యాయం చేసి రోడ్డుని పడేశారని వారు అన్నారు. 98 డీఎస్సీలో గత వైసిపి ప్రభుత్వం 8 జిల్లాల్లోని అభ్యర్థులకు పూర్తిగా అన్యాయం చేసిందని గత ప్రభుత్వం తప్పిదం వల్ల రెండు వేల మంది ఉద్యోగాలు రాక వారి కుటుంబాలు అత్యంత దయనీయమైన స్థితిలో ఉన్నాయని ఆనాడు యువ గళం పాదయాత్రలో నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లగా తాము అధికారంలోకి రాగానే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఉన్నారని వారు తెలిపారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వెంటనే స్పందించి 8 జిల్లాలకు సంబంధించి నష్టపోయిన డీఎస్సీ అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించి రెండు వేల కుటుంబాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జాతీయ అధ్యక్షుడు వరప్రసాద్, 98 డీఎస్సీ రిమైనింగ్ క్యాండిడేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జగ్గయ్య, సుహాసిని, భైరవకోన శ్రీనివాసులు, మీరావలి, చంద్రయ్య, గోవిందరావు, మధుసూదన రావు, జయరామయ్య, కే జే ఎస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వార్డులలో పి4 సర్వే, రీ సర్వే చేయాలి : ఎమ్మెల్యే చదలవాడ

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఈరోజు జరిగిన రెండు ,మూడు , ఐదు వార్డులు కలిపి ఐదు వార్డు సచివాలయంలో నిర్వహించిన పి4 అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా కూటమి ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు సభ అధ్యక్షులుగా మున్సిపల్ ఇంజనీర్ కనకారావు నిర్వహించారు బిజెపి నాయకులు రామకృష్ణ జనసేన అధికారం ప్రతినిధి షేక్ ఆద్రుఫ్ పాల్గొనడం జరిగినది. జనసేన పార్టీ నరసరావుపేట అధికార ప్రతినిధి షేక్ అద్రుఫ్ మాట్లాడుతూ పి4సర్వే అన్ని వార్డులలో పూర్తి కాలేదని గత ప్రభుత్వంలో ఉన్న సర్వే నే ఇప్పుడు చూపిస్తున్నారని , అందులోనూ తప్పు , ఒప్పులను సచివాలయ సిబ్బంది సరి చేయలేదని , కొన్ని ఇండ్లకు మాత్రమే వెళ్లి తూతూ మంత్రంగా సర్వే చేశారని ధ్వజమెత్తారు. పి4 సర్వేలో చాలా తప్పులు ఉన్నాయని వాటిని సరిదిద్ది రీ సర్వే చేయాలని ఎమ్మెల్యే సమక్షంలో తెలియజేస్తూ , కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా పనిచేయటమే కూటమి లక్ష్యం అని , అలాగే సచివాలయ సిబ్బందికి కూడా సర్వే చేయటానికి వారికి ఎక్కువ సమయం కేటాయించవలసినదిగా , సచివాలయ సిబ్బందికి ఎక్కువ సమయం కేటాయించకపోవడం వలన వారు అదే సర్వేని పూర్తి చేసినట్టు చూపిస్తున్నారని దయవుంచి అరవిందు బాబు చొరవ తీసుకొని అన్ని వార్డులలో రీ సర్వే చేయవలసిందిగా కోరడమైనది. చదలవాడ అరవింద్ బాబు మాట్లాడుతూ అన్ని వార్డులలో తక్షణం రీ సర్వే చేయవలసినదిగా మున్సిపల్ అధికారులను మరియు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.



## మహిళలు రాణించాలంటే మానసిక దృఢత్వం అవసరం



**మాచవరం , మేజర్ న్యూస్ :** గురజాల నియోజకవర్గం, మాచవరం మండలం లోని పిల్లుట్ల గ్రామం లో కస్తూర్బా స్కూల్ నందు సైకాలజిస్ట్ అండ్ కౌన్సిలర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు ఎందులో రాణించాలన్న మానసిక దృఢత్వం కలిగి ఉండాలని సైకాలజిస్ట్ అండ్ కౌన్సిలర్ ప్రేమ్ కుమార్ అన్నారు. పిల్లుట్ల గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికల విశ్వవిద్యాలయం నందు విద్యార్థినులకు మెంటల్ హెల్త్ అండ్ కెరియర్ గైడెన్స్ పై ప్రేమ్ కుమార్ గత మూడు రోజులనుండి అవగాహన కల్పించారు. ఆరోగ్యంగా, మానసిక ఒత్తిడి లేకుండా ఉంటేనే విద్యలో అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని అన్నారు. వ్యక్తిగత శుభ్రత పై ముఖ్యంగా మహిళలు శ్రద్ధ వహించాలని తెలియజేశారు. పురుషులతోపాటు అన్ని రంగాలలో మహిళలు రానిస్తున్నారని బాలికలు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అంతేగాక స్కూలు నందు టీచర్స్ అందరూ మహిళలే కాబట్టి బాలికలు అర్థం కాని విషయాలు టీచర్స్ తో చర్చించుకొని మంచిగా రాణించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆకుల సునీత ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు జిల్లాలో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ప్రతి నెల నాలుగో శనివారం నాడు ప్రత్యేకంగా ఎస్సీ ఎస్టీలకు ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నారు. ఈ నెల నాలుగో శనివారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ అర్జీలను అందించి సమస్యలను తెలియజేశారు. దీనిపై తక్షణమే స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖలకు ఆయా ఫిర్యాదులను అందజేసి సమస్యలను వెంటనే పరిష్కరించవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. నాలుగో శనివారం నాడు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సుమారుగా 28 దరఖాస్తులు అందాయి.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో వెనుకబడిన వర్గాలు వారి సమస్యలకోసం ప్రత్యేకం గా చొరవ తీసుకోని ప్రతి నెల నాలుగువ శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశం ప్రజలు ఉపయోగించుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిశీలించిన తహాశీల్దార్



**మాచర్ల ప్రతినిధి మేజర్ న్యూస్ :** మాచర్ల తహాశీల్దార్ కార్యాలయంలో శనివారం రెవెన్యూ కోర్టు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్ ఓ ఆర్( రైట్ ఆఫ్ యాక్ట్) పట్టాదారు పాస్ బుక్ సమస్యలు, వెబ్ ల్యాండ్, అడంగల్ సమస్యలు, భూమికి సంబంధించిన సర్వేయర్ సమస్యల ను డాక్యుమెంట్లు ఆధారంగా పరిష్కరిస్తామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో బి కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి శనివారం రెవెన్యూ కోర్టు ఎమ్మార్వో ఆఫీస్ లో జరుగుతుందని అందులో ఇరు వర్గాల మధ్య భూ సమస్యలు ఏర్పడినప్పుడు ఆ ఇరువర్గాలని పిలిపించి డాక్యుమెంట్లు పరిశీలించి సమస్య పరిష్కార మార్గాన్ని చూపుతామన్నారు. అందులో భాగంగా ఈ శనివారం రోజున ఐదు అప్పీల్స్ వచ్చాయని, ఇరువర్గాల వారిని పిలిచి దస్తావేజులు పరిశీలించి, వాదనలు వినడం జరిగిందని, ఇందులో అడ్వకేట్స్ కూడా హాజరయ్యారని వారి వాదనలు కూడా విన్నామని తెలిపారు.తదుపరి విచారణ వాయిదా వేసామన్నారు.

## పేద, బడుగులను ఆదుకోవడం అభినందనీయం




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** కార్డ్ సంస్థ ద్వారా పేద బడుగు బలహీన వర్గాల వారిని ఆదుకోవడం అభినందనీయమని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా పేర్కొన్నారు డాక్టర్ రంజన్ బాబు డాక్టర్ స్వర్ణలతాదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో చైర్పర్సన్ పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజిక సేవలో ముందుండి దళిత వికాసానికి సామాజిక సేవకు కృషి చేస్తున్న కార్డు స్వచ్ఛంద సేవా సంస్థకు అభినందనలు అన్నారు ఈ సందర్భంగా సామాజిక సేవకులకు దళిత మహిళ వికాశాన్ని కృషి చేసిన వారికి స్వర్ణలత దేవి పుట్టినరోజు సందర్భంగా అవార్డులను ప్రధానం చేశారు తొలుత రంజన్ బాబు విగ్రహానికి నివాళులర్పించారు.

## ప్రాథమిక అంశాలపై నివేదికల సమర్పించాలి : జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కలెక్టర్లతో నిర్వహించనున్న కాన్ఫరెన్స్ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ప్రాధాన్య అంశాల నివేదికలను తక్షణం సమర్పించాలని కలెక్టర్ పి అరుణ్ బాబు ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలు నందు అన్ని విభాగాల జిల్లా అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన ప్రగతి, ప్రధాన సమస్యలను సీఎంకు వివరించేందుకు అవసరమైన సమా చారాన్ని సిద్ధం చేయాలన్నారు. రాబోయే మూడు నెలల్లో పంచాయతీ, మున్సి పల్, ఇరిగేషన్, డ్వామా, గ్రామీణ నీటి సరఫరా విభాగం, వ్యవసాయ, మత్స్య, గృహ, విద్య, వైద్యారోగ్య , పరిశ్రమలు, డి ఆర్ డి ఏ, లీడ్ బ్యాంక్, వ్యవసాయ అనుబంధ రంగాలు, సంక్షేమ శాఖ, సేవా రంగాల శాఖలు తదితర శాఖల పరంగా నిర్వహించాల్సిన ముఖ్యమైన కార్యాచరణ ప్రణాళికలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అన్నీ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ రాయుళ్ళకు పోలీస్ వారి హెచ్చరిక



**నకరికల్లు మేజర్ న్యూస్ :** ఐ.పి.యల్. సీజన్ నేటి నుండి ప్రారంభ మవుతున్న సందర్భంగా నకరికల్లు ఎస్ఐ.చల్లా సురేష్ మండలంలోని ప్రజలకు హెచ్చరిక జారీ చేసారు.ఎవరైనా క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.ఆయన మాట్లాడుతూ బెట్టింగ్ ల వలన మీ కుటుంబం ఆర్థిక పరిస్థితి దెబ్బతిని మీరు కష్టాల పాలవుతారు.అంతేకాక అవి తీర్చలేక మీకు ఏదైనా జరిగితే మీ కుటుంబం రోడ్డున పడుతుందని హితవు పలికారు.మీరు కేసులలో ఉన్న యెడల మీ భవిష్యత్తు,పెద్ద వారైతే మీ పిల్లల భవిష్యత్తు చేచేతులా నాశనం చేసుకున్నవారవుతారన్నారు.కనుక ఎవరూ బెట్టింగ్ లకు పాల్పడవద్దని ఆయన కోరారు.

## బైక్ చెట్టును ఢీ కొట్టినప్రమాదంలో రైతు మృతి



**మాచవరం , మేజర్ న్యూస్ :** మాచవరం మండలం గంగిరెడ్డి పాలెం గ్రామం డొల్ల వాగుదగ్గర శనివారం బైక్ చెట్టును ఢీకొట్టంతో ఒక రైతు మృతి చెందాడు. గంగిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన నంద్యాల శివయ్య(65) మృతి చెందాడు ఉదయాన్నే తనకున్న పొలాన్ని చూసుకునేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరి వెళ్ళాడు పందులు పూర్తికాగానే తిరిగి గాంధీ నగరం నుండి గంగిరెడ్డిపాలెం ఇంటికి చేరుకునే సమయంలో ఒక్కసారిగా కళ్ళు తిరగటంతో బైక్ అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న పెద్ద చెట్టుకు ఢీ కొట్టింది ఈ ప్రమాదంలో శివయ్యకు తలకు తీవ్ర గాయాలయ్యాయి సంఘటన చూసిన పొలంలోని రైతులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించారు అయితే తనకు బలమైన ఖాయం కావడంతో ఒకపక్క అనారోగ్యంతో ఉండడంతో వెంటనే శివయ్య మృత్యుందాడు సంఘటన చూసిన వెంటనే గ్రామ సీనియర్ టిడిపి నాయకులు యారాసి నరేంద్ర యాదవ్ 108 కి ఫోన్ చేసి సమాచారం అందించారు 108 వైద్య సిబ్బంది శివయ్య మృతి చెందాడని నిర్ధారించారు ఇటీవల శివయ్య మనవడు కామేపల్లి వద్ద కరెంటు స్తంభాలతో వస్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టిన ప్రమాదంలో గోపి మృతి చెందాడు వారి వరుస సంఘటనలతో కుటుంబంలో విషాద ఛాయలు ఉన్నాయి. శివయ్య మృదేహాన్ని చూసేందుకు భారీగా ప్రజలు తరలివచారు సంఘటనస్రానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరించారు ఈ ఘటనపై ఎటువంటి కేసు నమోదు కాలేదని పోలీసులు తెలిపారు

## ఏపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు ప్రారంభం : డాక్టర్ టి.కృష్ణ బాబు




**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నోటి, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు డాక్టర్ టి కృష్ణ బాబు తెలిపారు. డిపార్ట్మెంట్ ఆఫ్ ఓరల్ మెడిసిన్, సిబార్ దంత వైద్య కళాశాల వారి ఆధ్వర్యంలో విజయవాడలోని వెన్యూ కన్వెన్షన్ సెంటర్ నందు జాతీయ ట్రిపుల్ ఓ కాన్ఫరెన్స్ ప్రారంభించారు. అంతర్జాతీయ ఓరల్ పథాలజి అసోసియేషన్ సెక్రటరీ డాక్టర్ కె. రంగనాథన్ ముఖ్య అతిథులుగా విచ్చేసి అభినందనలు తెలియజేశారు. ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్. రవి కిరణ్ స్వాగతోపాన్యాసం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ బాబు మాట్లాడుతూ సిబార్ దంత వైద్య కళాశాల వారు జాతీయ కాన్ఫరెన్స్ ను ఆంధ్రప్రదేశ్ లో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఓరల్ మెడిసిన్, ఓరల్ పెథాలజీ, ఓరల్ సర్జరీ డిపార్ట్మెంట్స్ సంయుక్తంగా నోటి క్యాన్సర్ నివారణలో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కాన్ఫరెన్ లో దేశం నలుమూలల నుండి 500 వరకు ఓరల్ మెడిసిన్, ఓరల్ పెథాలజీ, ఓరల్ సర్జరీ నిపుణులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు పాల్గొన్నారు. ఓరల్ క్యాన్సర్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఓరల్ మెడిసిన్, రేడియాలజీ, ఓరల్ సర్జరీ రంగాలకు చెందిన ప్రముఖ వైద్యులు, శాస్త్రవేత్తలు వక్తలుగా విచ్చేసి వారి అనుభవాలను పంచుకున్నారు. కార్యక్రమంలో ఇండియన్ అకాడమీ ఆఫ్ ఓరల్ మెడిసిన్ అండ్ రేడియాలజీ అధ్యక్షులు డాక్టర్ శ్రీకృష్ణ, కార్యదర్శి డాక్టర్ శివప్రసాద్, ట్రెజర డాక్టర్ అవినాష్ తేజస్వి, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ రవి కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ సమత, ట్రెజరర్ డాక్టర్ సేతు మంజుష, సైంటిఫిక్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు నాయక్, సిబార్ దంత వైద్య కళాశాల డీన్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# నరసరావుపేటలో బార్‌లకు తాళాలు వేసిన యాజమాన్యం





- ఎక్సైజ్ శాఖకు అప్పగింత
- బ్రాందీ షాపులు బార్లుగా మారాయని ఆరోపణ
- బార్లు, షాపుల మధ్య కోల్డ్ వార్
- నిబంధనలు అతిక్రమిస్తే కేసు నమోదు చేస్తామని హెచ్చరిక

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణంలో బార్ యజమాలు శనివారం బార్ లకు తాళాలు వేసి మేము ఈ బార్ లు నడపలేమంటూ తాళాలు ఎక్సైజ్ శాఖ అధికారులకు అప్పగించారు. తాము లక్షలాది రూపాయలు ఫీజులు ప్రభుత్వానికి చెల్లిస్తుంటే బ్రాందీ షాపుల నిర్వాహకులు వాళ్ళ షాపుల వద్దే మద్యం విక్రయించడంతోపాటు తాగటానికి ఏర్పాట్లు చేస్తూ బార్ లను దెబ్బతీస్తున్నారని వారు ఎక్సైజ్ అధికారులకు తమ బాధను వెల్లడించారు. ఈ వ్యాపారంలో తమకు సమస్యలు ఉన్నాయని వారు చెబుతున్నారు . ఇలాంటి పరిస్థితుల్లో తాము నడపలేమని అందుకే తాళాలు వేసామంటున్నారు., ఈ సమస్యలు తీరాలంటే బార్ వాళ్ళ రూల్ ప్రకారం బార్ నడుపుకోవాలి. , ఏ4 షాపు రూల్ ప్రకారం వాళ్ళ షాపులు నిర్వహించుకోవాలి. అంతేతప్ప షాపులను బార్లు గా మారిస్తే ఎలా అని వారు ప్రశ్నిస్తున్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠినమైన చర్యలు తీసుకోవాలని బార్ ల యాజమాన్యం కోరుతున్నారు. ఇప్పుడు అక్కడ ఏమైనా సమస్యలు ఉంటే ఆ సమస్యలను పరిష్కరిస్తామని ఎక్సైజ్ శాఖ అధికారులు. చెబుతున్నారు. షాపులు కానీ, బార్ లు కానీ నిబంధనకు విరుద్ధంగా ఉంటే కేసులు నమోదు చేయటం జరిగిందన్నారు , ఆ కేసుల వివరాలు కూడా మీడియా ప్రతినిధులకు బార్ యాజమాన్లు అందజేశారు. అదేవిధంగా ఎక్సైజ్ సూపర్ సూపరింటెండెంట్, కూడా మీడియాకి సంవత్సర కాలంలో నిబంధనలు అతిక్రమించిన వారిపై నమోదు చేసిన కేసుల వివరాలను కూడా అందజేశారు. నిబంధనలకు.విరుద్ధంగా ఉంటే మాత్రం నిబంధనకు ఖచ్చితంగా ఏ4 షాప్ , 2 బి బార్ ఏదైనా కచ్చితంగా కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ అధికారులు భార్ యాజమాన్లకు హామీ ఇచ్చారు., ఓపెన్ కంజంక్షన్ డ్రింకింగ్ మీద పది కేసులు నమోదు చేశారు., బెల్ట్ షాపులో మీద 60, 70 కేసులు నమోదు చేశారు. తాము వివరాలు విలేకరులకు అందజేస్తామన్నారు. , అన్నిటి మీద కేసులు పెట్టినట్టు చెప్పారు. నిబంధన ప్రకారమే వ్యాపారం చేసుకోవాలని ఎక్సైజ్ అధికారులకు బార్ యాజమాన్లకు చెప్పారు నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేసులు నమోదు చేయడంతో పాటు, కొంతమందికి నోటీసులు ఇచ్చేట్లు ఎక్సైజ్ అధికారులు చెప్పారు. ఆ ప్రకారం చేసుకోకపోతే వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది బార్ల మీద శాంపిల్ తీసినట్టు కూడా వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉండే కేసులు రాస్తామని చెప్పారు ఇప్పుడైతే రాయలేదు వైన్స్ షాపులకు అయితే బెల్ట్ షాపులపై నమోదు చేశామన్నారు. వాళ్లకి నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అన్ని షాపులు, బార్ల లో తనిఖీలు నిర్వహించి నిబంధనలకు విరుద్ధంగా ఉంటే పరిశీలించి కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ అధికారులు చెప్పారు.


విలేకరులు కావలెను

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు ( చిన కొండయ్య )
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. నరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | | |
|---|---|---|---|
| పి. బాలు ( చిన కొండయ్య ) బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి సెల్ : 9959426987 | ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.) స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా. సెల్ : 8897455466 | |
| ఎం.ఏడుకొండలు సత్తెనపల్లి ఆర్.సి. ఇన్‌చార్జి సెల్ : 9030880455 | జి.హిరన్మాయి(కన్నల్) నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి దాచేపల్లి రిపోర్టర్ సెల్ : 9963343327 | |
| శేషగిరి రాజు మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 8341408201 | వై.ఏసుబాబు గురజాల ఆర్సీ ఇన్‌చార్జి సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు సత్తెనపల్లి రిపోర్టర్ సెల్ : 9866246951 | చెవుల రంగారావు మెడికల్ రిపోర్టర్, గుంటూరు సెల్ : 9490544635 |
| యం.కృష్ణ మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9393309149 | వి.రవికుమార్ తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 99083 38200 | డి. చైతన్య వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి సెల్ : 9381968453 | జి.ఏలియా ముప్పాళ్ళ రిపోర్టర్ సెల్ : 9392231959 |
| పి.వెంకటరెడ్డి బొల్లాపల్లి రిపోర్టర్ సెల్ : 80191 99991 | బి.సాంబశివరావు రాజుపాలెం రిపోర్టర్ సెల్ : 9949382676 | రమేష్ దుగ్గిరాల రిపోర్టర్ సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు పెదకాకాని రిపోర్టర్ సెల్ : 9948175840 |
| కె.నాగరాజు రిపోర్టర్, గుంటూరు సెల్ : 7799881000 | డి.రమేష్ ఈపూరు రిపోర్టర్ సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ నూజెండ్ల రిపోర్టర్ సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్ శావల్యాపురం రిపోర్టర్ సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి నరసరావుపేట మెడికల్ రిపోర్టర్ సెల్ : 9849134987 | పి.మణికంఠ మాచర్లటౌన్ రిపోర్టర్ సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్ మాచర్ల క్రైం రిపోర్టర్ సెల్ : 9989124898 | పి.వెంకటేశ్వర్లు దుర్గి రిపోర్టర్ సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్ వెల్దుర్తి రిపోర్టర్ సెల్ : 9912818723 | ఎస్.విజయభాస్కర్ గుంటూరు రిపోర్టర్ సెల్ : 9440822538 | షేక్ నాగూర్ నకరికల్లు రిపోర్టర్ సెల్ : 98489 26300 | ఎం.కోటేశ్వరరావు మాచవరం రిపోర్టర్ సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు యడ్లపాడు రిపోర్టర్ సెల్ : 8309237441 | పి.ఆనంద్ వినుకొండ రూరల్ రిపోర్టర్ సెల్ : 8125125239 | నాగరాజు మంగళగిరి టౌన్ రిపోర్టర్ సెల్ : 9032258913 | రమేష్ నరసరావుపేట రూరల్ రిపోర్టర్ సెల్ : 7075942600 |
| తేళ్ల రవీంద్రబాబు గుంటూరు రిపోర్టర్ సెల్ : 7396234032 | | | |

"నేటి దినపత్రిక సూర్య"
ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం. 9/1, అరండల్‌పేట, గుంటూరు.